వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 09, జూలై 2025 16 పేజీలు



## ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలి



కలెక్టర్ దివాకర టి.ఎస్ 2లో

### ఇద్దరి భార్యల చేతిలో భర్త

# దారుణహత్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ఇద్దరి భార్యల చేతిలో భర్త దారుణహత్యకు గురైన సంఘటన జనగామ జిల్లా లింగాలఘణపురం మండలంలో సోమవారం రాత్రి నెలకొంది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం ఏనబావి గ్రామ శివారు పిట్టలోనిగూడెంలో కాల్య కనకయ్య (30) నివాసం ఉంటున్నాడు. అతడు మద్యానికి బాగా బానిసయ్యాడని, తరచూ తాగొచ్చి ఇద్దరి భార్యలతో గొడవ పడుతుండేవాడని, రోజూ వారిని వేధించి మనస్సుకు ప్రశాంతత లేకుండా చేసేవాడన్నారు.



3వ పేజీలో...

## ఇందిరమ్మ రాజ్యంలో పేదవారి సొంతింటి కల

# సహకారం



- పేద ప్రజల సంక్షేమానికై కాంగ్రెస్ ప్రభుత్వం కృషి
- ఇచ్చిన ఆరుగ్యారెంటీల హామీని అమలు చేస్తున్నాం
- రూ.100 కోట్లతో పనులకు శంకుస్థాపన
- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- బహిరంగ సభలో పాల్గొన్న మంత్రులు



మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:
ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రతి పేదవారి సొంతిటి కల సహకారం అవుతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లాలోని పర్వతగిరి గ్రామ శివారు సోమ్లతండాలో పర్యటించారు. ఈ మేరకు నియోజకవర్గంలో రూ.100కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, కొండా సురేఖ, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, ఎమ్మెల్యేలతో కలసి పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు.

2లో..

## నేడు జాతీయ సార్వత్రిక

# సమ్మె




- విజయవంతం చేయాలని
- కార్మిక సంఘాల పిలుపు
- నేడు సింగరేణిలో సైతం సమ్మె

కేంద్రంలోని బీజేపి అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9న జాతీయ సార్వత్రిక సమ్మెకు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు ఇచ్చింది. దేశంలోని సంఘటిత, అసంఘటిత రంగంలోని సుమారు 152 ప్రభుత్వ రంగ సంస్థల లో పనిచేస్తున్న సుమారు 90 కోట్ల మంది ఉద్యోగులు సమ్మెకు బాటపట్టనున్నాయి. ఈ సమ్మెలో ప్రధానంగా సింగరేణి, పోస్టల్, రైల్వేలు, విద్యుత్, ఎల్ఐసి తదితర రంగాలకు చెందిన ఉద్యోగులు సమ్మెలో పాల్గొననున్నాయి. ఒకరోజు సమ్మెలో పలు రంగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొంటున్న క్రమంలో పలు సేవలు నిలవనున్నాయి. సింగరేణిలో సమ్మెను విజయవంతం చేయాలని ఇప్పటికే ఏఐటియుసి, ఐఎన్‌టియుసి, సీఐటియు, టీబీజీకేఎస్, ఐఎఫ్‌టియు తదితర సంఘాలు సమ్మెకు పిలుపు ఇవ్వటం జరిగింది. భూపాలపల్లి ఏరియాలోని సింగరేణిలో సమ్మెను విజయవంతం చేయటం కోసం గేట్ మీటింగ్‌లు నిర్వహించటం జరిగింది.

భూపాలపల్లి, ప్రభాతవార్త





వివరాలు 8లో..

# ఇందిరమ్మ రాజ్యంలో పేదవారి సొంతిటి కల సహకారం

- పేద ప్రజల సంక్షేమానికై కాంగ్రెస్ ప్రభుత్వం కృషి
- ఇచ్చిన ఆరుగ్యారెంటీల హామిని అమలు చేస్తున్నాం
- రూ.100కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- బహిరంగ సభలో పాల్గొన్న మంత్రులు





**మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:**

ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రతి పేదవారి సొంతిటి కల సహకారం అవుతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లాలోని పర్వతగిరి గ్రామ శివారు సోమ్లతండాలో పర్యటించారు. ఈ మేరకు నియోజకవర్గంలో రూ.100కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, కొండా సురేఖ, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, ఎమ్మెల్యేలతో కలసి పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని పూర్తిగా విస్మరించిందని బిఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గిరిజనులు ఎక్కువగా ఉన్న మహబూబాబాద్ జిల్లాలో గత 10సంవత్సరాల్లో అభివృద్ధికి నోచుకోలేదన్నారు. నియోజకవర్గ ప్రజల కోసం ఎమ్మెల్యే మురళినాయక్ నిరంతరం శ్రమిస్తూ 100కోట్ల నిధులను తీసుకొచ్చారన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే తమకు న్యాయం జరుగుతుందని గిరిజనులు అందరు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ఇచ్చిన మాట మేరకు రూ.21వేల కోట్ల రైతురుణమాఫీ చేసిందని అన్నారు. రైతుల అవసరాలను తీర్చడానికి రైతుబందు పథకం కింద తొమ్మిది రోజుల్లోనే 9వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. రైతాంగ సంక్షేమం కోసం 29లక్షల పంపుసెట్ల బిల్లులను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గృహ యజమానికి 51లక్షల మంది లబ్ధిదారులకు 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేస్తున్నామన్నారు. ఈ నెల 12 నుండి రాష్ట్రవ్యాప్తంగా డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలను పంపిణీ చేసి వడ్డీలేని రుణాలతో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రజాప్రభుత్వ లక్ష్యం అన్నారు. రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం ఒక్క సంవత్సరంలోనే 70వేల కోట్ల ప్రజా ప్రభుత్వం ఖర్చుచేసిందన్నారు. లక్ష కోట్లు ఖర్చుపెట్టి కాళేశ్వరం కట్టి పది ఏకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదని వాస్తవాలు బయటకు వస్తున్నాయని బిఆర్ఎస్ నేతలు అవాకులు, చెవాకులు పేలుతున్నారన్నారు. మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో గుండుసున్నా వచ్చిందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి డిపాజిట్ కూడా దక్కదని అన్నారు.

### -రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ..

రాష్ట్రంలో ప్రజలందరు కష్టపడి ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారని మంత్రి అన్నారు. అప్పుల రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తలతాకట్టు పెట్టి ఇచ్చిన హామిలన్నింటిని అమలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వం ప్రారంభించిన పథకాలను రద్దు చేయకుండా వాటిని కొనసాగిస్తూ నూతన సంక్షేమ పథకాలను ప్రారంభించారన్నారు. ఈ 18నెలల్లో పేదవారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఇచ్చిన హామిలన్నింటిని దశల వారిగా నెరవేరుస్తున్నామన్నారు. ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. గత ప్రభుత్వంలో 17వేల కోట్ల రైతులకు రుణమాఫీ చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన సంవత్సరంలోనే 21లక్షల కోట్లు రుణమాఫీ చేశామన్నారు. వరి వేస్తే ఉరి గతి పడుతుందని అన్న బిఆర్ఎస్ నాయకుల మాటలకు భిన్నంగా రైతులను రాజు చేసే దిశగా వరికి మద్ధతు ధరతో పాటు సన్న ధాన్యానికి రూ.500బోనస్ ఇచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. రాష్ట్రంలో మొదటి విడుతగా నాలుగున్నర లక్షల ఇళ్లను మంజూరి చేశామన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 4వేలకు పైగా ఇందిరమ్మ ఇళ్లు కేటాయించామన్నారు. గత పాలకులకు సాద్యం కాని రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చి చూపించిందని అన్నారు.

### -ఎమ్మెల్యే భూక్య మురళినాయక్..

ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని సోమ్లతండాలో 33/11కెవి సబ్‌స్టేషన్ మంజూరి చేసినందున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మహబూబాబాద్ వెనుకబడిన జిల్లా అని ఇందిరమ్మ ఇళ్లు కావాలని అడుగగా వెంటనే స్పందించి మరో వెయ్యి ఇల్లు మంజూరు చేయించిన ఘనత పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిదని కొనియాడారు. బేతోలు నుండి మల్యాల మీదుగా సోమ్లతండా వరకు రూ.20కోట్లతో రోడ్డు సాంక్షన్ చేసిందన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ఐదు ఆలయాలకు సుమారు 5కోట్ల నిధులు కేటాయించిన మంత్రి కొండ సురేఖకు ధన్యవాదాలు తెలిపారు. రూ.50కోట్లతో జిల్లాలో రోడ్లు మంజూరు చేసిన మంత్రి కోమటిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పర్వతగిరి నుండి అమనగల్ వరకు రోడ్డు మంజూరు చేస్తే ఇక్కడి ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. తులారం ప్రాజెక్టును 2ఫిట్ల మేర పెంచితే మహబూబాబాద్ నియోజకవర్గానికి, జిల్లాకేంద్రానికి నీటిని నిల్వ చేసుకోవచ్చున్నారు. ఈ నీటితో 2వేల ఎకరాల ఆయకట్టు పంటసాగుకు అనుకూలంగా ఉంటుందన్నారు. మహబూబాబాద్ జిల్లా ఏర్పడిన తర్వాత రద్దీ విపరీతంగా పెరిగిపోయిందని రవాణాకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జిల్లా కేంద్రం చుట్టూ ఔటర్‌రింగ్‌రోడ్డు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, ఎంపి పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, నాగరాజు, జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పి సుధీర్‌రాంనా థ్‌కేకన్, అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొ, డిసిసి జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, గుగులోతు వెంకట్‌నాయక్, డిఎఫ్‌వో విశాల్, ఆయా శాఖల జిల్లా అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలి

- గిరిజన ఆశ్రమ బాలికలతో ముచ్చటించిన కలెక్టర్.
- మహోన్నత లక్ష్యంతో భవిష్యత్తు కి బాటలు వేసుకోవాలని బాలికలకు సూచన.
- విద్యార్థులకు సరళంగా విద్యను బోధించాలని ఉపాధ్యాయులకు ఆదేశాలు : జిల్లా కలెక్టర్ దివాకర

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త :**

బాలికా విద్య ప్రాముఖ్యత చాలా గొప్పది.బాలికలు విద్యను అభ్యసించడం ద్వారా మెరుగైన ఉద్యోగావకాశాలు పొందుతారు.తద్వారా వారి కుటుంబాలకు ఆర్థికంగా అండగా ఉంటారు.బాలికా విద్య బాల్య వివాహాలను తగ్గించడానికి సహాయప డుతుంది. బాలికలు విద్యావంతులైనప్పుడు, వారు చిన్న వయస్సులో వివాహం చేసుకోవడానికి ఇష్టపడరు.వారి చదువును కొనసాగించడానికే ప్రాధాన్యత ఇస్తారు.బాలికలకు విద్యను అందించడం ద్వారా, వారు సమాజంలో మంచి పౌరులుగా ఎదగడమే కాకుండా,ఆర్థికంగా కూడా బలంగా మారతారని విశ్వసించే ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఏజెన్సీ ప్రాంతాల్లో బాలికా విద్యా వ్యవస్థను మెరుగుపరచడానికి ముందడుగు వేశారు.ఈ క్రమంలో తాడ్వాయి మండలం కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను మంగళవారం రాత్రి సుమారు 7.00 గంటల సమయంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ పరిసరాలను పరిశీలించడంతో పాటు స్టోర్ గదిని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.స్టడీ అవర్స్ లో ఉన్న విద్యార్థినులతో మాట్లాడారు. పాఠశాల స్థాయి నుంచి ఒక మహోన్నతమైన ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని వాటిని సాధించే దిశగా మొక్కవోని దీక్షతో కృషి చేయాలని సూచించారు. విద్యార్థినులు విద్యను అభ్యసించడంలో మెలుకువలు నేర్చుకోవాలని, బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవడానికి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని, అదే జీవిత ఆశయంగా దృఢ సంకల్పంతో ముందుకు సాగాలన్నారు. సమయాన్ని వృధా చేయకుండా చదువుకోవాలని, ఎన్ని కష్టాలు ఎదురైనా చదువును మాత్రం పక్కనపెట్టకూడదని, విద్యార్థులు బట్టి బట్టే విధానాన్ని కాకుండా విషయాన్ని స్పష్టంగా అర్థం చేసుకుంటూ చదుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు సరళంగా విద్యను బోధించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్,డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్,తహశీల్దార్ పాల్గొన్నారు.







# ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో కాళేశ్వరం పోలీస్

**ప్రతి గ్రామానికి మన ఊరు**

**మన పోలీస్**

**మాదక ద్రవ్యాల నిర్మూలనకై**

**కాళేశ్వరం పోలీస్ వినూత్న శ్రీకారం**

**కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి**

**ఆధ్వర్యంలో గోడలపై వాల్ రైటింగ్**

*కాళేశ్వరం, జులై 8, ప్రభాతవార్త*

కాళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలోని ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తుకు బానిస అయితే జీవితం నాశనం అవుతుందని, యువత గంజాయి గుట్కా, గుడుంబా వంటి వాటికి




దూరంగా ఉండాలని, కాళేశ్వరం ఎస్ఐ జీ.తమాశ రెడ్డి మంగళవారం ప్రతి గ్రామంలో అవగాహన కల్పిస్తూన్నారు. అంతేకాకుండా ప్రతి గ్రామంలోని వివిధ గోడలకు మత్తు పానీయాల గురించి వాల్ కొటేషన్ లను వ్రాయిస్తూ, ప్రతి గ్రామంలో మన ఊరుమన పోలీస్ అనే విధంగా ఒక పోలీస్ గ్రామ పోలీస్ అధికారిని నియమిస్తున్నట్లు ఎస్సై తమాషా రెడ్డి తెలిపారు. అట్టి గ్రామ పోలీస్ అధికారి గ్రామంలో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకొని వారికి న్యాయం చేకూర్చేలా ఉండాలని వారి పేర్ల తో కూడిన ఫోన్ నెంబర్లు కూడా గోడలపై వ్రాయించడం జరిగిందని ఎస్సై తెలిపారు. దీంతో ప్రజలకు ఆయా గ్రామాల్లోని నేరుగా సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా ఉంటుందని తెలిపారు. కావున సంబంధిత గ్రామాలు ప్రజలు ఆ యొక్క గ్రామ పోలీస్ అధికారుల నెంబర్లను ఫోన్లో ఉంచుకోవాలని ఏదైనా సమాచారం జరిగితే వెంటనే అధికారికి సమాచారం అందించి సమస్య పరిష్కరించుకోవాలని ఎస్సై తమాషారెడ్డి తెలిపారు.

## డాక్టరేట్ పొందిన పంచాయతీ కార్యదర్శికి ఘన సన్మానం

*నల్లబెల్లి, జులై 8, ప్రభాతవార్త*



మండలంలోని నాగరాజుపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి రాకం విష్ణు ఇటీవల రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా పొందడంతో మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో మంగళవారం మండల పంచాయతీ అధికారి పి.రవి విష్ణుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. రాభోయే రోజుల్లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి వెంట ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు కల్లెపల్లి రఘువరన్, సటిక రజినీకాంత్‌రెడ్డి, ఎండి. అఫ్రోజ్ తదితరులు ఉన్నారు.

## ప్రతి విద్యార్థికి ఆర్థిక క్రమశిక్షణ ఎంతో అవసరం

*నల్లబెల్లి, జులై 8, ప్రభాతవార్త*

ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంగా చదువు కోవడంతో పాటు ఆర్థిక క్రమశిక్షణ చిన్ననాటి నుండే అలవర్చుకోవాలని దీంతో సమాజంలోని సుస్థిర స్థానాన్ని నిలబెట్టుకోవడం కోసం విద్యార్థులకు అవసరం అవుతాయని తహసీల్దార్ ముప్పు కృష్ణ విద్యార్థులకు సూచించారు. మండలంలోని మేడపల్లి ప్రభుత్వ సెకండరి పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ.కృష్ణమూర్తి అధ్యక్షతన స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసీల్దార్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాల వైపు చూడకుండా భవిష్యత్తు మార్గం నిర్దేశం గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆర్థిక క్రమశిక్షణతో పాటు క్రీడలలో రాణించి స్నేహ సంబంధాలను మెరుగు పరుచుకోవాలని అదేవిధంగా లక్ష్య సాధన వైపు అడుగు వేయాలన్నారు. ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలతో పాటు మంచి విషయాలను విద్యార్థులు ఎప్పటికప్పుడు గ్రహించి వాటికి అనుగుణంగా తమకు తాముగా తీర్చి దిద్దుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు స్థానిక మేనేజర్ షేక్ యాకుబ్‌పాష, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు స్థానిక ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సార్వత్రిక సమ్మెకు ఎంసిపిఐయు మద్దతు

*దుగ్గొండి, జులై 8, ప్రభాతవార్త*



దేశవ్యాప్తంగా 9న తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు మద్దతు పెరుగుతున్నట్లు ఎంసిపిఐయు రైతు సంఘం రాష్ట్ర నాయకుడు నాగెల్లి కొమురయ్య ఎంసిపిఐయు డివిజన్ కార్యదర్శి రాజసాహెబ్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ వివిధ రంగాలలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల సాధనకై సార్వత్రిక సమ్మెను నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్మిక విధానాలకు ప్రభుత్వాలు వ్యతిరేకంగా అవలంభించడంతో సమ్మె తలపెట్టడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలన్నారు. ప్రైవేటు రంగంలో పనిచేసే కార్మికులందరికి కనీస వేతనం 26వేలు ఇవ్వాలన్నారు. విద్య, వైద్యం, పూర్తిగా ప్రభుత్వ యాజమాన్యంలో ఉండాలన్నారు. ఎమ్ఎస్ స్వామినాథన్ సిఫార్సులను దేశవ్యాప్తంగా అమలు చేయాలన్నారు. రైతు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలన్నారు.

## మహిళ సంఘాల ఆర్థిక ప్రగతి ఆదర్శనీయం

*చెన్నారావుపేట, జులై 8, ప్రభాతవార్త*

చెన్నారావు పేట మండలంలోని మహిళా సంఘాల ఆర్థిక ప్రగతి ఇతర సంఘాలకు ఆదర్శనీయమని ఎంపిడివో శ్రీవాణి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన



ఇందిరా మహిళా శక్తి వేడుకలు ఏడాది పూర్తయిన సందర్భ:గా గ్రామీణ పేదరిక నిర్మూళన సంస్థ ఆధ్వర్యంలో ఆశా జ్యోతి మండల సమాఖ్య కార్యాలయంలో అధ్యక్షురాలు వెంకటలక్ష్మి అధ్యక్షతన మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా నిలబడుతేనే కుటుంబాలు బలపడుతాయన్నారు. ప్రభుత్వం నుండి అందే రుణాలను పొంది సకాలంలో చెల్లించడం ఎంతో మంచిదన్నారు. మహిళా సంఘాలు కేవలం ఆర్థిక కార్యక్రమాలే కాకుండా ఇతర సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డా.సరోజ, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కొల్లూరి శంకర్, ఏపిఎం ముక్కెర ఈశ్వర్, ప్రేమ్‌రాజ్, సంఘం కార్యదర్శి మాధవి, కోశాధికారి కవిత, సీసీలు కట్టయ్య, మాణిక్య, మంజుల, సుజాత, శ్రీలత, పాల్గొన్నారు.

## శివాజీనగర్‌లో ఉచిత కంటివైద్య శిబిరం

*దుగ్గొండి, జులై 8, ప్రభాతవార్త*

మండలంలోని శివాజినగర్ గ్రామంలో ఉచితకంటి వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. ఎన్ఆర్ఐ ఇండో అమెరికా ఉచిత వైద్య కంటి శుక్ల ఆపరేషన్ నిర్వహించారు. ముందుగా పది మందికి డా.నగేష్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటి చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ దానాలలో మహాదానం కంటిదానం చాలా గొప్పదన్నారు. కండ్లను శుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి వ్యాదులు దరిచేరవన్నారు. ఈ సందర్భంగా డా.గణేష్ మాట్లాడుతూ కండ్లను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ స్వప్న, జూన్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## చెరువులో పడి వ్యక్తి మృతి

*మల్హర్ రావు, జూలై8, ప్రభాతవార్త*



మండలంలోని కొయ్యూరు గ్రామపంచాయతీకి చెందిన కొలకని స్వామి ( 38) అనే వ్యక్తి గ్రామంలో తాపీ మేస్త్రి పని చేస్తూ జీవిస్తున్నాడు. సోమవారం మధ్యాహ్నం బహిర్భూమి కి వెళ్తున్నాను అని చెప్పి వెళ్లిన సదరు వ్యక్తి కొయ్యూరు చెరువు లో ప్రమాదవశాత్తు కాలు జారీ చెరువు లో పడి చనిపోయాడని మృతుని భార్య కొలకని పుష్ప కొయ్యూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు . మృతుడి భార్య ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్నట్లు స్టేషన్ ఇంచార్జ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపారు.

## అన్నాన్ పల్లిలో ఉచిత వైద్య శిబిరం

*మల్హర్ రావు, జూలై 8, ప్రభాతవార్త*



మండలంలోని అన్నాన్ పల్లి గ్రామంలో మంగళవారం తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో గ్రామం లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిఖరంలో గ్రామంలోని 76 మంది పేషెంట్ కి వివిధ వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. సంబంధిత టెస్టులు చెసి వారిని ని బీలీ!ళీ వీశిదీ ఎంటర్ చేసి వారికి సంబధించిన మందులు ఇవ్వడం జరిగింది.అలాగే వర్షా కాలం సీజన్ లో పాటించాల్సిన జాగ్రత్తల గురించి మరియు సీజనల్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్, పంచాయతీ సెక్రటరీ, హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎంలు మరియు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరి భార్యల చేతిలో భర్త దారుణహత్య

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఇద్దరి భార్యల చేతిలో భర్త దారుణహత్యకు గురైన సంఘటన జనగామ జిల్లా లింగాలఘణపురం మండలంలో సోమవారం రాత్రి నెలకొంది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం ఏనబావి గ్రామ శివారు పిట్టలోనిగూడెంలో కాల్య కనకయ్య (30) నివాసం ఉంటున్నాడు. అతడు మద్యానికి బాగా బానిసయ్యాడని, తరచూ తాగొచ్చి ఇద్దరి భార్యలతో గొడవ పడుతుండేవాడని, రోజూ వారిని వేధించి మనస్సుకు ప్రశాంతత లేకుండా చేసేవాడన్నారు.ఇందులో భాగంగానే మే 18వ తేదీన బాగాతాగొచ్చి తన సొంత అక్కను మర్డర్ చేశాడన్నారు. అనంతరం అక్కడ నుంచి పరారయ్యాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు కనకయ్యకోసం గాలింపు చర్యలు చేపట్టారు. అయితే కనకయ్య అప్పుడప్పుడు గ్రామానికి వస్తూ ఇంట్లో భార్యలను, బయట గ్రామస్తులను బెదిరిస్తూ ఉండేవాడన్నారు.ఈ క్రమంలోనే సోమవారంరాత్రి మరోసారి ఇంటికి చేరుకుని భార్యను బెదిరించాడు. చేతిలో గొడ్డలి పట్టుకుని వారితో గొడవ పెట్టుకున్నాడన్నారు. ఇక అదే సమయంలో మనసు విసిగిపోయిన ఆ ఇద్దరు భార్యలు అతడిపై ఎదురుతిరిగి అదే గొడ్డలితో భర్తను హత్యచేసినట్లు సమాచారం. ఈ విషయంపై పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారన్నారు.



# కాటారం వార్త

## ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాలు

చిట్యాల, జూలై 8 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ఎల్లమ్మ తల్లి దేవాలయంలో రామ్ నగర్ కాలనీకి చెందిన ప్రజలు ఎల్లమ్మ తల్లి బోనాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇంటిల్లిపాది బోనాలతో కదిలారు. డప్పు చప్పుళ్ళకు అనుగుణంగా శివసత్తులు కదం తొక్కారు. ఆలయంలోని ఎల్లమ్మ తల్లికి, కంఠ మహారాజుకు నైవేద్యాలను సమర్పించి, మొక్కులు చెల్లించారు. గ్రామం పాడిపంటలతో, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని తల్లిని వేడుకున్నారు. అనంతరం వనభోజనాలతో తాటివనం పండగ వాతావరణాన్ని అంతరించింది. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు ,పిల్లలు పాల్గొన్నారు.

## కాళేశ్వర ఆలయాల్లో వనమహోత్సవం

కాళేశ్వరం, జూలై 8, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం లో గల శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం మరియు వాటి అనుబంధ ఆలయాల్లో వన మహోత్స వ కార్యక్రమాన్ని నిర్వహించి మంగళవారం మొక్కలు నాటారు. శ్రీ ఆది ముక్తేశ్వర స్వామి దేవాలయం వద్ద మామిడి మొక్కలు నాటినట్లు ఆలయ ఈవో ఎస్. మహేష్ తెలిపారు. కార్యక్రమంలో వారితోపాటు కాళేశ్వర ఆలయ సూపరిండెంట్ బుర్రి శ్రీనివాస్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మంద జనార్ధన్ పరామర్శ

మహముత్తారం, జూలై 8, ప్రభాతవార్త



గత కొన్ని రోజులుగా మహ ముత్తారం మండలం పోలారం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన మునయ్య, తాళ్లపల్లి పోచ మల్లయ్య, మంద సమ్మయ్య కుటుంబాలను ప్రజా సేవకుడు, ఆర్ఎంపి వైద్యులు మంద జనార్ధన్ మంగళవారం పరామర్శించారు. బాధిత కుటుంబాలకు 25 కిలోల బియ్యం బ్యాగులను అందజేసినట్లు వారు తెలిపారు.

## వ్యక్తికి 14రోజుల రిమాండ్ విధింపు

**కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి**

కాళేశ్వరం, జూలై 8, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా.కోటపల్లి మండలం దేవులవాడకు గ్రామానికి చెందిన మంచినీళ్ల శ్రీనివాస్ అనే వ్యక్తిని కోర్టుకు సకాలంలో హాజరు కాకపోవడంతో కాళేశ్వరం పోలీసులు అరెస్ట్ చేసి భూపాలపల్లి జడ్జి ముందు ప్రవేశ పెట్టగా జడ్జి అతనికి 14 రోజులు రిమాండ్ విధించినట్లు కాళేశ్వరం ఎస్సై జి తమాషారెడ్డి మంగళవారం తెలిపారు కావున సంబంధిత కేసులలో కోర్టుకు సకాలంలో హాజరు కావాలని. హాజరు కానీ యెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై తమాషారెడ్డి హెచ్చరించారు.

# వ్యాధుల పట్ల ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలి

**పీహెచ్ సీ వైద్యాధికారిణి డాక్టర్ మోనిక**

**దామరకుంట బాలికల హాస్టల్లో ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలు**

కాటారం, జూలై 8, ప్రభాతవార్త



కాటారం మండలంలో గల సబ్ సెంటర్ దామెర కుంట పరిధిలో టీఎస్ డబ్ల్యూఆర్ ఈఎస్ బాలికల హాస్టల్లో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ ఎం. మోనిక ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంను నిర్వహించారు. పిల్లలందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. వ్యాధుల పట్ల ఆరోగ్యం పట్ల అవగాహన నిర్వహించారు. వ్యక్తిగత పరి శుభ్రత గురించి మరియు పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడమైనదన్నారు. హ్యాండ్ వాషింగ్ గురించి, భోజనానికి ముందు తర్వాత హ్యాండ్ వాష్ ఎలా చేసుకోవాలో ప్రత్యక్షంగా నేర్పించినట్లు తెలిపారు. వంటశాలను తనిఖీ చేసి వంటశాల పరిశుభ్రత గురించి తెలియజేశారు. శానిటేషన్ పరిశీలించారు. పిల్లలకు ఎప్పుడు వేడి ఆహారాన్ని ఇవ్వాలని, వండిన పాత్రలపై ఎల్లప్పుడూ మూతలు ఉంచాలన్నారు. త్రాగడానికి శుభ్రమైనటువంటి త్రాగే నీటిని ఇవ్వాలని, త్రాగే నీటి పైన వాడుకునే నీటి పైన ఎల్లప్పుడూ మూతలు ఉంచాలన్నారు. దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలని వారికి తెలియజేశారు. ఉచిత వైద్య శిబిరంలో కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ఎం మోనిక, ఎంఎల్ హెచ్ పి డాక్టర్ గీత, ఆరోగ్య విస్తరణ అధికారి ఏ స్వామి, హెల్త్ సూపర్వైజర్ సరళ, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, హెల్త్ అసిస్టెంట్ విజయలక్ష్మి శ్రీ, ఆశా కార్యకర్తలు, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి ఒక్క రోజు సమ్మెను జయప్రదం చేయండి..!

**కార్మిక వర్గానికి ,తెలంగాణ ప్రజా ఫ్రంట్(టీపీఎఫ్)**

**జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ పిలుపు**

కాటారం, జూలై 8, ప్రభాతవార్త



నేటి ఒక్క రోజు సమ్మెను జయప్రదం చేయాలనీ తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా కిరణ్ మాట్లాడుతూ..నేడు అనగా జూలై 9న దేశవ్యాప్తంగా చేపట్టబోయే సార్వత్రిక ఒక్కరోజు సమ్మెను కార్మిక, కర్షక వర్గం జయప్రదం చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ కోరుతున్నట్లు తెలిపారు. మోడీ ప్రభుత్వం "ఆత్మ నిర్భర్ భారత్" లో భాగంగా 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి కార్మికుల న్యాయమైన చట్టాలకు తూట్లు పొడిచారని అన్నారు. దీనికి నిరసనగా జులై 9, 2025.న కార్మిక లోకం ఒక్కరోజు మెరుపు సమ్మెకు పిలుపునివ్వడం మంచి పరిణామం అని అన్నారు. దీనికి తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కమిటీ సంఘీభావం తెలుపుతూ తమ శ్రేణులను ఆ సమ్మెలో పాల్గొనాలని, పిలుపునిస్తున్నట్లు తెలిపారు. అయితే ఒక్కరోజు సమ్మెలకు ఇప్పటికైనా ముగింపు పలకాలని ఈ సమ్మెలు "సుదీర్ఘ సమ్మెల"కు మార్గం కావాలని స్పష్టం చేస్తున్నామన్నారు.దేశవ్యాప్తంగా గల అశేష సంఘటిత అసంఘటిత రంగ కార్మికుల న్యాయమైన కోర్కెల సాధనకు ఈ సమ్మె నిలబడాలన్నారు. తద్వారా పెట్టుబడిదారీ వ్యవస్థకు నేడు చేపట్టబోయే సమ్మె "శాశ్వత ముప్పుగా" నిలిచేలా కార్మిక సంఘాలు మార్గ నిర్దేశం చేయాలని కోరుతున్నామన్నారు. అప్పుడు మాత్రమే కార్మిక వర్గానికి, కార్మిక చట్టాలకు బలం చేకూరుతుందని , కార్మిక రాజ్య స్థాపన వైపు అడుగులు వేసిన వాళ్ళం అవుతామని తెలంగాణ ప్రజా ఫ్రంట్ భావిస్తున్నదన్నారు. కావున అన్ని వర్గాల కార్మికులు, కర్షకులు సమ్మెలో భాగస్వాములు కావాలని కిరణ్ పిలుపునిచ్చారు.

## కాళేశ్వరంలో భక్తులకు ఉచిత ప్రసాద వితరణ

కాళేశ్వరం, జూలై 8, ప్రభాతవార్త

దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరంలో ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నాం 12 గంటల వరకు భక్తులకు ఉచిత ప్రసాద వితరణ జరపనున్నట్లు కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయ కార్యనిర్వాహన అధికారి ఎస్. మహేష్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. కావున దర్శనం అనంతరం భక్తులు స్వామివారి తీర్థ ప్రసాదములను స్వీకరించవలసిందిగా కోరారు.



## వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కలిగి ఉండాలి

**మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి**

కాటారం, జూలై 8, ప్రభాతవార్త



వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కలిగి ఉండాలని మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి అన్నారు. మంగళవారం యంపీడీవో కార్యాలయంలో రాబోయే రోజులలో వర్షాల వలన వరదలు వస్తే తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి, సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తలపై, పైప్ లైన్ లీకజీలు అరికట్టుట, వాటర్ ట్యాంక్ లు క్లీనింగ్ చేపించుట, గేట్ వాల్వ్ లు రిపేర్ చేపించుట తదితర అంశాలపై చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎ. నాగరాజు, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ రాజశేఖర్, మెడికల్ ఆఫీసర్ మోనిక, ఇరిగేషన్ , హౌసింగ్ మరియు పిఆర్ ఏఈలు , పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా

**కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు**

**జాటోత్ రాం సింగ్కాంప్లెక్స్**

మహాముత్తారం, జులై 8, ప్రభాతవార్త



మహాముత్తారం పాఠశాలల సముదాయ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా జాటోత్ రామ్ సింగ్ బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతమైన మహాముత్తారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, కాంప్లెక్స్ పరిధి పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నం చేస్తానని, అలాగే మధ్యలో బడి మానివేసిన యువతి, యువకులకు విద్యానందించేందుకు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో స్టడీ సెంటర్ మంజూరి అయ్యిందని, తద్వారా మండలంలోని యువతీ, యువకులు పదవ తరగతి ఇంటర్ పరీక్షలు ఒకే సంవత్సరంలో ఉత్తీర్ణత సాధిస్తారని, ఈవిద్య విధానం ద్వారా గతంలో పదవ తరగతి ఫెయిల్ అయిన వారు మళ్లీ పదవ తరగతి ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా సాధించిన విద్యార్హత రెగ్యులర్ చదువులకు సమానంగా అర్హత కలిగి ఉంటుందని అన్నారు. మహాముత్తారం ఓపెన్ స్కూల్ సొసైటీ స్టడీ సెంటర్ నుండి పరీక్ష రాయగోరు వారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాముతారని దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన అన్నారు. ఎస్సీ,ఎస్టీలకు, దివ్యాంగులకు ఫీజు రాయితీ ఉంటుందని అన్నారు.

# దమ్ముంటే చర్చకు రండి

జూలై 8, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ నాయకులు గొంతు నొక్కుతున్నారని బి ఆర్ ఎస్ కార్పొరేటర్లు ఆరోపించారు. ఈ సందర్భంగా బాలసముద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి మీడియా సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మాట్లాడుతూ కౌన్సిల్ లో ప్రతిపాదించినటువంటి ఏజెండా అంశాలను ప్రస్తావిస్తే కాంగ్రెస్ నాయకులు, మేయర్, మా మైకులు కట్ చేస్తున్నారని తీవ్రంగా ధ్వజమెత్తారు. కౌన్సిల్ లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ జరిగినప్పుడు ఫండ్స్ అన్నీ కూడా కాంగ్రెస్ కార్పొరేటర్లకే కేటాయిస్తున్నారని అన్నారు. అండర్ డ్రైన్ కోసం రూ.5 వేల కోట్లు కేటాయించారని, కానీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని అన్నారు. ఎయిర్పోర్ట్ వచ్చిందని ప్రకటించినటువంటి ముఖ్యమంత్రి , నాయకులు సంబరాలు చేశారే తప్ప పని ముందుకు సాగలేదు అన్నారు. స్మార్ట్ సిటీ కింద, హెరిటేజ్ కింద వరంగల్ కార్పొరేషన్ కు బడ్జెట్ కేటాయించిన పూర్తిస్థాయిలో ఎందుకు పనులు కావడం లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో కొత్త కౌన్సిల్ హాల్ ను నిర్మించిన, మళ్లీ పాత హాల్ నే మరమ్మత్తులు చేసేందుకు కోటిన్నర రూపాయలను కౌన్సిల్ అనుమతి లేకుండా ఎందుకు చేస్తున్నారో తెలపాలన్నారు. కాంగ్రెస్ కు సంబంధించిన వ్యక్తి జిల్లా స్పోర్ట్స్ అథారిటీలో కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారని ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వం చేస్తున్నటువంటి అవినీతి పనులకు సహకరిస్తున్నటువంటి అధికారులు భవిష్యత్తులో తీవ్ర పరిణామాలను ఎదుర్కొంటారని, ఇందిరమ్మ ఇళ్ల కోసం కొంతమంది వ్యక్తులు డబ్బులు వసూలు చేస్తూ, అవినీతికి పాల్పడుతున్నారని, అర్హులైనటువంటి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు అందకపోతే ప్రజాప్రతినిధులు, కలెక్టర్ల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సోదా కిరణ్, బోయినపల్లి రంజిత్ రావు,ఇమ్మడి లోహిత రాజు, సంకు నర్సింగరావు తో పాటు పాల్గొన్నారు.




# పింగిళి కళాశాలలో రీసర్చ్ జర్నల్ ఆవిష్కరించిన కేయూ రిజిస్ట్రార్

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జూలై 8 :



స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) హన్మకొండలో హిందీ మరియు సంస్కృత విభాగాలు సంయుక్తంగా నిర్వహించిన "ఎ స్టడీ ఆఫ్ ఉమెన్ క్యారెక్టర్స్ ఇన్ రామాయణ అండ్ ఇట్స్ రిలెవెన్స్ ఇన్ మోడ్రన్ ఎరా " అనే అంశంపై జాతీయ సదస్సులో అధ్యాపకులు, పరిశోధకులు సమర్పించిన పరిశోధనా వ్యాసాలతో కూడిన ఐ ఎస్ ఎస్ ఎన్ జర్నల్ ను కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింగిళి కళాశాలలో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యాబోధన జరుగుతున్నదని అందుకు నిదర్శనంగా కళాశాలలో అనేక జాతీయ సదస్సులునిర్వహించి, ఐ ఎస్ ఎస్ ఎన్ తో కూడిన జర్నల్ లు ఆవిష్కరించడం అభినందనీయమని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ బి. చంద్రమౌళి హిందీ మరియు సంస్కృత విభాగాధిపతులైన డా.వి.మమత మరియు కె. రాజేశ్వరిలనుఅభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.జి.సుహాసిని, ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు, అకాడమిక్ కోఆర్డినేటర్ డా.యం.అరుణ బోధన, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# నేడు జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

జూలై 8, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:నేడు జరిగే దేశవ్యాప్త జాతీయ విజయవంతం చేయాలని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిహెచ్ ఆర్ చందర్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు ముఖ్యంగా ప్రభుత్వం ఆర్టీసీలో వేతన సవరణ వెంటనే అమలు చేయాలని, సూపర్వైజర్ల ప్రమోషన్ల వెంటనే అమలు చేయాలని, హైదరాబాద్ సెక్టర్ లో నడిచే రాజధాని, సూపర్ లగ్జరీల లేట్ ఆపరేషన్ అరికట్టాలి అని, మహిళలకు రాత్రి 8 గంటల లోపు దిగే డ్యూటీలు అమలు చేయాలని, ఓడి విధానాన్ని రద్దు చేయాలని, కేటగిరి ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, అధికారులు డ్రైవర్ల ను టిమ్ మిషన్ చేయమని వేధింపులు, మానుకోవాలని పాత విధంగా 29 లేబర్ కోడ్ లను అమలు చేయాలని, కార్పొరేట్ కంపెనీలకు ప్రభుత్వ రంగ సంస్థలని ధారాదత్తం చేసే. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే సమ్మెలో ప్రతి డిపో నుండి స్వచ్ఛందంగా కార్మిక సోదర, సోదరీమణులు పాల్గొని విశాల ఐక్యతను చాటాలని సిహెచ్ ఆర్ చందర్ పిలుపునిచ్చారు.

# నేడు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను విజయవంతం చేయండి

జూలై 8, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమేనని హనుమకొండ జిల్లా ఏఐసిటియు అధ్యక్ష కార్యదర్శులు ఎ.మ్మెస్. రావు భద్రయ్యలు ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్మికుల శ్రమను దోచుకొని పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక చట్టాలను సులభతరం చేసి కార్మికులను కట్టు బానిసలుగా తయారు చేయడం కోసమే నాలుగు లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని వాటిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నేడు జరిగే జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ గతంలో ఉన్న 29 కార్మిక చట్టాలను తిరిగి పునరుద్ధరించాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు వర్తింపజేసి, పట్టణాల్లో పని దినాలను, కూలీని పెంచాలని, డిమాండ్ చేశారు.జాతీయ సమ్మె సందర్భంగా నేడు ఏకశిలా పార్కు నుండి కలెక్టరేట్ వరకు అన్ని కార్మిక సంఘాలతో వేలాది మందితో కార్మిక మహా ప్రదర్శన నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు, ఆటో డ్రైవర్లు, భవన నిర్మాణ కార్మికులు, కార్మికులు బీడీ కార్మికులు, ఎలక్ట్రిసిటీ కార్మికులు, హమాలీ కార్మికుల తో పాటు అన్ని రంగాల ఉద్యోగులు ఔట్సోర్సింగ్ కార్మికులు పాల్గొని సమ్మెను విజయవంతం పిలుపునిచ్చారు.

# అటల్ టింకరింగ్ ల్యాబ్ లను సమర్థవంతంగా నిర్వహించాలి

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జూలై 8

స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల హసన్పర్తి వేదికగా ఏర్పాటుచేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్ సైన్స్ ఉపాధ్యాయుల రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ముగింపు సమావేశానికి హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారిణి శ్రీమతి డి.వాసంతి ముఖ్య అతిథిగా పాల్గొనిప్రసంగించారు. శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు ఉపాధ్యాయులు రోజువారి విజ్ఞాన శాస్త్ర బోధనకు వీటిని అనుసంధానిస్తూ విద్యార్థుల సృజనాత్మక,వినూత్న ఆలోచనలను సాకారం చేసే విధంగా అటల్ టింకరింగ్ ల్యాబ్ లను సమర్థవంతంగా, ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలన్నారు. ల్యాబ్ కు పంపిణీ చేసిన వస్తు సామాగ్రిపై పూర్తి అవగాహనను పెంపొందించుకొని విద్యార్థుల ఆలోచనలకు అనుగుణమైన వాటిని వారికి అందుబాటులో ఉంచి ఆవిష్కరణలకు మార్గదర్శకులుగా నిలువాలని విజ్ఞానశాస్త్ర ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ గుణాత్మక విద్య కోఆర్డినేటర్ డా. బండారు మన్మోహన్, కోర్సు కోఆర్డినేటర్,జిల్లా సైన్స్ అధికారి మరియు అటల్ టింకరింగ్ ల్యాబ్ మోడల్ అధికారి ఎస్ శ్రీనివాస స్వామి, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, హసన్పర్తి మండల విద్యాధికారి అంబటి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఇ. సుమాదేవి, రిసోర్స్ పర్సన్లు శశికళాధర్, వేణుగోపాల్, ఆశాజ్యోతి ఉపాధ్యాయులు మరియు పాల్గొన్నారు

# ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయండి ప్రమాదాలు నివారించండి

**ఆర్టీసీలో జీరో యాక్సిడెంట్లే ధ్యేయంగా డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ తరగతులు**

**ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను**

జూలై 8, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

ఆర్టీసీలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జీరో యాక్సిడెంట్లే ధ్యేయంగా ఆర్టీసీ డ్రైవర్లకు వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో శిక్షణ తరగతులు ప్రారంభించినట్లు వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను స్థానిక ప్రభాతవార్తకు తెలియజేశారు. ఆర్టీసీ డ్రైవర్ల వలన ఎటువంటి యాక్సిడెంట్ లు జరగవద్దు అనే కాన్సెప్ట్ తో ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో శిక్షణ తరగతులు జేబీఎం డ్రైవర్లకు, హైర్ బస్ డ్రైవర్లకు, ఆర్టీసీ డ్రైవర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను స్థానిక ప్రభాతవార్తకు తెలియజేశారు. ముఖ్యంగా డ్రైవర్లు ఏకాగ్రతతో విధులు నిర్వహించాలని, ఏకాగ్రతతో విధులు నిర్వహించాలంటే ఫిజికల్ ఫిట్నెస్ అనగా భౌతిక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం రెండు బాగుండాలని, ఈ రెండు లేనప్పుడు ఏకాగ్రతతో విధులు నిర్వహించలేమని, దానివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, కాబట్టి ఏకాగ్రతతో విధులు నిర్వహించాలని అన్నారు. జరగకుండా ఉండాలంటే ఏం చేయాలి అనే కాన్సెప్ట్ పై క్లాస్ ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఇంట్లో భార్యా పిల్లలతో పాటు, తోటి ఉద్యోగులతో, సూపర్వైజర్ లతోటి ఎలా కలిసిమెలిసి ఉండాలి ? అనే కాన్సెప్ట్ పై రీజినల్ మేనేజర్ మేనేజర్ డి. విజయభాను వారికి తెలియజేశారు. ఫైనాన్సీ కరెక్ట్ గా ఉంటే ఏకాగ్రత ఉంటుందని, ఏకాగ్రత ఉంటే ఎటువంటి ప్రమాదాలు జరగవని, ఆర్టీసీలో జీరో యాక్సిడెంట్లు రేషియో తీసుకురావడానికి అందరూ కృషి చేయాలని అన్నారు. ఎవరికైనా



ఘర్షణ పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ చెడు అలవాట్లు ఉన్నవారు చెడు అలవాట్లను మానేసి ఫిజికల్ గా ఫిట్నెస్ ఉంటే ఏకాగ్రత ఉంటుందని అప్పుడే ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయని దానివల్ల అందరూ సుఖ సంతోషాలతో ఉండవచ్చని అన్నారు. ముఖ్యంగా గుట్కా, పాన్, సిగరెట్, మద్యం అలవాట్లకు బానిస కావద్దని బానిస అయితే ఆరోగ్యం పూర్తిగా దెబ్బతిని ఏకాగ్రత దెబ్బతిని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. కాబట్టి చెడు అలవాట్లు ఉన్నవారు పూర్తిగా మానేయాలని హితబోధ చేశారు. సేఫ్టీ డ్రైవర్లు, హెల్త్ వాలంటీర్లు ఇచ్చే సూచనలను తప్పక పాటించాలని, అప్పుడే ఆరోగ్యవంతంగా ఫిజికల్ గా ఫిట్నెస్ గా ఉంటారని అన్నారు. ఆర్టీసీ పై ప్రయాణికులకు మంచి నమ్మకం ఉందని, ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తే ఎటువంటి ప్రమాదాలు జరగవనే నమ్మకం ఉన్నందునే ప్రయాణికులు ఆర్టీసీని ఆదరిస్తున్నారని, కాబట్టి కార్మికులందరూ ఏకాగ్రతతో విధులు నిర్వహించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా సంస్థకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తొమ్మిది డిపోల ఆర్టీసీ డ్రైవర్లు, హైర్ బస్సు డ్రైవర్లు, జేబీఎం డ్రైవర్లు పాల్గొన్నారు.

# పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం జాతీయ బూతు స్థాయి అధ్యక్షులు కార్యక్రమం

రాయపర్తి ప్రభాతవార్త జూలై 8

రాయపర్తి తహసీల్దార్ శ్రీ. శ్రీనివాస్ అధ్యక్షతన: తేది. 08.07.2025 మంగళవారం రోజున ఉదయం 9:00 గంటలకు నుండి సాయంత్రం 6:00 గంటల ట్రైనింగ్ శిక్షణ కార్యక్రమము రాయపర్తి మండల పరిధిలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు బీఎల్ఓ స్థాయి బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ కార్యాచరణ (ప్రణాళిక) కార్యక్రమము తిది లినిజునిలి లీతీళిగినిళి ట్రైనర్ యస్. శేషగిరి రావు ద్వారా శిక్షణ (గ్రూప్) ఇవ్వడం జరిగింది. మరియు శ్రీ. లు చంద్రమోహన్ సంధ్యారాణి సూపర్ వైజర్స్ ఇతర అధికారులు పాల్గొన్నారు.. శిక్షణ అనంతరం అందరూ ట్రైనీ లకు (బీఎల్ఓ స్థాయి) ఆన్ లైన్ ద్వారా పరీక్ష నిర్వహించడం జరిగింది. శిక్షణ అనంతరం మధ్యాహ్నం లంచ్ (మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగింది




# విద్యుత్ సమస్యల పరిష్కారానికి పొలం బాట

డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ టి. వెంకటేశ్వర్లు.
విద్యుత్ సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్ 1912.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** రైతులు, వినియోగదారులు విద్యుత్ శాఖకు తెలపకుండా స్వయంగా కరెంట్ పనులను చేసుకొని నిండు ప్రాణాలు కోల్పుతున్నారని, కాబట్టి 24/7 అందుబాటులో ఉండే విద్యుత్ శాఖ సిబ్బందిని సంప్రదించి విద్యుత్ పనులు పూర్తి చేసు కోవాలనీ భూపాలపల్లి సర్కిల్ సిప్టీ ఆఫీసర్, డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ టి. వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ అధికారుల పొలంబాట కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ఇందులో వంగిన పోల్ లను, లూజ్ లైన్ లను సరిచేస్తున్నామని, మద్య స్తంభాలను ఏర్పాటు చేస్తున్నామని, తీగల మధ్య అవసరం ఉన్న చోట స్పెసర్స్ పెడుతున్నామని తెలిపారు. ఇప్పటివరకు పొలంబాట కార్యక్రమం ద్వారా 351 వంగిన పోల్లు, లూజ్ లైన్లు 134. తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ల గద్దెలు36, మార్చినామని తెలిపినారు. రైతులకు మరింత మెరుగైన, నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తున్నామనీ, వారి సమస్యల పరిష్కార ధ్యేయంగా పొలంబాట కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తుందని అన్నారు. రైతులకు విద్యుత్ ప్రమాదల పట్ల అవగహన కల్పిస్తున్నామని అన్నారు. విద్యుత్ పట్ల జాగ్రత్త గా ఉండాలని ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం, వ్యవసాయ పంపు సెట్లను వినియోగించి నప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతు న్నాయ న్నారు. కరెంటు మోటార్లను కానీ, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమర పాటుతో తాకకూడదన్నారు. వ్యవసాయ పంపు సెట్లను, స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయవలెనన్నారు. విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయని తెలిపారు. అలాగే దీనితో పాటుగా విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు లేకుండా మెరుగైన సరవరా అందించడానికి వ్యవసాయ పంపుసెట్లకు, కెపాసిటర్లు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని అన్నారు. కెపాసిటర్లు పెట్టుకోవడం వలన మోటార్ల జీవిత కాలం పెరుగుతుందని, లో వోల్టేజి సమస్య ఉండదని అన్నారు. కెపాసిటర్లు అమర్చడం వలన రియాక్టివ్ పవర్ కాంపన్సేషన్ ద్వారా పవర్ ఫ్యాక్టర్ మెరుగు పడి ట్రాన్స్ఫార్మర్లపై లోడ్ భారం తగ్గి మోటార్లు కాలిపోకుండా మన్నిక పెరుగుతుందని తెలిపారు. ఒకవేళ ట్రాన్స్ఫార్మర్లు ఫెయిల్ అయితే వ్యవసాయదారులు వెంటనే 1912 ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలనీ అన్నారు. ఆ పిర్యాదు సమాచారం వెంటనే వెబ్ అప్లికేషన్ ద్వారా సంబంధిత అధికారి మొబైల్ యాప్ కి వెళ్తుంది. సదరు అధికారి ఆ ట్రాన్స్ఫార్మర్ ను చెక్ చేసి ఫెయిల్ అయ్యిందని నిర్ధారించుకొని వెంటనే పెయిల్ అయ్యిందని యాప్ లో నమోదుచేస్తే సంబందిత ఎస్ పి ఎం రోడ్ అధికారికి ఆ సమాచారం వెళ్తుంది. ఆ ఏర్వాత ఎస్ పి ఎం ఏఈ అధికారి వెంటనే మరొక ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసి ఆ అధికారికి ట్రాన్స్ఫార్మర్ ను తీసుకు వెళ్ళవలసిందిగా సమాచారం యాప్ లో నమోదు చేయడంతో ఆ సమాచారం వెళ్తుంది. ఆ ట్రాన్స్ఫార్మర్ ను ఫెయిల్ అయిన చోట ఏర్పాటు చేయడంతో ఫిర్యాదు చేసిన రైతుకు ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని మెసేజ్ వెళ్తుంది. ఇలా త్వరిత గతిన ట్రాన్స్ఫార్మర్ లను మార్చడం వలన రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియలో ఒక వేళ 48 గంటలు దాటి ఆలస్యం జరుగుతుందని గుర్తిస్తే పై అధికారులు వెంటనే ఇస్పందించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకొని యుద్ధప్రాతి పదికన ఏర్పాట్లు జరిగేటట్లు చేస్తారని అన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు,లాభాలపై రైతులకు అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి మంగళవారం ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణము, ప్రాసెసింగ్ ఇండస్ట్రీ నిర్మాణము పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయిల్ పామ్ పంట సాగు పై, ఆయిల్ ఫామ్ కంపెనీ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం అవసరమైన డాక్యుమెంట్స్, పర్మిషన్స్, మౌలిక వసతుల కల్పన, కావలసిన ఏర్పాట్ల పై వివరంగా జిల్లా కలెక్టర్ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ హార్టికల్చర్ సహకార సంఘాల బలోపేతం, రైతుల సౌకర్యార్థం అనేక పథకాలు ప్రవేశ పెడుతుందని తెలిపారు. పంట మార్పిడి ద్వారా ఆయిల్ పామ్ పంట సాగు పై రైతులకు అవగాహన కల్పించాలని, క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖ అవగాహన సదస్సులు,



ప్రచారం నిర్వహించాలని సూచించారు. పామ్ ఆయిల్ పంట సాగు ద్వారా రైతులకు అనేక లాభాలు చేకూరుతాయని, ప్రభుత్వం కల్పించిన సబ్సిడీ, రాయితీల వివరాలను తెలియ పరచాలన్నారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యమునకు మించి సాధించాలని, లబ్ధిదారుల ఎన్నిక, రైతుల నుండి దరఖాస్తులను, రైతు వాటా సేకరణ, ప్లాంటేషన్ పూర్తి, మొదలగు పనులను, ఆయిల్ ఫామ్ కంపెనీ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. జిల్లాకు కేటాయించిన ఆయిల్ ఫామ్ విస్తీర్ణం లక్ష్యం 3000 ఎకరాలు సాధించడానికి వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ అధికారులు కలిసి ఒక నిర్దిష్ట ప్రణాళికలు తయారు చేసి ఈ మొదటి సీజన్ లోనే 75!! లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి వారంలో బుధవారం, శనివారం గూగుల్ మీట్ ఏర్పాటు చేసి తద్వారా ప్రగతిని వివరించాలని, జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయడానికి స్థలం కేటాయింపు, సంబంధించిన అనుమతులు త్వరితగతిన అన్ని ఏర్పాట్లు త్వరగా చేయడానికి సంబంధిత శాఖల అధికారులు సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి డి. సంజీవరావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, జిల్లా ఇండస్ట్రీస్ అధికారి సిద్ధార్థ రెడ్డి, డిఈ ఆర్ డబ్లు ఎస్ వెంకటసతీష్, విద్యుత్ శాఖ డీఈ నాగేశ్వరరావు, కే.ఎన్ బయోసైన్స్ ఏరియా మేనేజర్ హేమంత్ కుమార్ రెడ్డి, మైక్రో ఇరిగేషన్ ఇంజనీర్ వి. వినోద్ కుమార్ పాల్గొన్నారు.

# చుక్క రమేష్ మృతికి కారణం మంత్రి సీతక్క...?

బడే నాగజ్యోతి, బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జి, మాజీ జడ్పీ చైర్ పర్సన్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. చుక్క రమేష్ అనే వ్యక్తి కి మూల కారణం మంత్రి సీతక్క అని ఆరోపించారు కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు కాంగ్రెస్ నాయకుల వేధింపులే కారణమని బడే నాగజ్యోతి ఆరోపించారు. వాట్సాప్ మెసేజ్ చేసిన రమేష్ పై పోలీసులతో మంత్రి ఒత్తిడి చేయించిందన్నారు. శాంతియుతంగా నిరసన చేస్తాం అంటే అనుమతి లేదన్నా పోలీసులు కాంగ్రెస్ బైక్ ర్యాలీ కి ఎలా అనుమతి ఇచ్చారని ప్రశ్నించారు. బిఆర్ఎస్ కార్యకర్తలపై ఎంత ఒత్తిడి తెచ్చి ఒడిదోడుకులు ఓర్చుకుని నిరసన దీక్ష విజయవంతం చేసారన్నారు. సీతక్క నిర్ణయాలు వల్ల జిల్లా అధికార యంత్రాంగం, పోలీస్ శాఖ ఇబ్బందులు ఎదురుకుంటుందని బడే నాగజ్యోతి అన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై పోలీస్ కేసులు, రాజకీయ బెదిరింపులు చేస్తున్నారన్నారు. ఆదివాసీని అనే ముసుగులో దోపిడి చేస్తున్నదని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఎరువులు లేక అరిగోసలు పడుతుంటే, ఫారెస్ట్ అధికారులను పెట్టి గిరిజనులపై దాడులు చేయిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, తుమ్మ మల్లారెడ్డి, ఆకుతోట చంద్రమోళి, టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, గొర్రె సమ్మయ్య, కవ్వంపల్లి బాబు, గండి కుమార్, ఇరుప విజయ, వాంకుడోత్ రాందాసు, దూడబోయిన శ్రీను, గజ్జి నగేష్, అజ్మీర యశ్వంత్, కవ్వంపల్లి రాజు, దేవర రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీలు రోడ్లపై నిలిపితే చట్టరీత్యా చర్యలు



ప్రభుత్వ నిబంధనలను పాటించాలి
ఏఎస్పీ శివం ఉపాధ్యాయ

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం జులై 8 :** ఇసుక లారీలు రోడ్లపై ఎక్కడపడితే అక్కడ నిలిపితే చట్టరీత్యా చర్యలు చేపడతామని ఏఎస్పీ శివ ఉపాధ్యాయ అన్నారు. మంగళ వారం ఏ ఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో టీఎస్ ఎం డి సి పిఓ మరియు ఇసుక క్వారీ ల కాంట్రాక్ట ర్లతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ ఇసుక లారీలను పార్కింగ్ కోసం సరైన స్థల సేకరణ చూసు కోవాలని, ప్రభుత్వ నిబంధనలను పాటించా లని సూచించారు. పరిమితికి మించి లారీలను ఇసుక కొరకు ఆన్లైన్లో బుకింగుకు వెసులుబాటు కల్పించ వద్దని అధికారులకు సూచించారు. సరైన పార్కింగ్ లేకుండా రోడ్డుపై వాహనాలు నిలిపిన వ్యక్తులపైన చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చ రించారు ఈ కార్యక్రమంలో టి ఎస్ ఎం డి సి అధికారులు ఇసుక క్వారీ కాంట్రాక్టర్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# కేటీఆర్ దొర అహంకారం తగ్గించుకో...

మంత్రి సీతక్క..
విలేకరుల సమావేశంలో కేటీఆర్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ సీతక్క.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** కేటీఆర్ నాతో పెట్టుకుంటే సర్వనాశనం అవుతావనీ మంత్రి సీతక్క ఘాటుగా హెచ్చరించారు. నువ్వు మనిషివే అయితే నియోజకవర్గంలో ఏం జరిగిందో నిజాలు తెలుసుకొని మాట్లాడలని, ముఖ్యమంత్రిని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతావా.. అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ములుగులో ప్రజాపాలన, ఇందిరమ్మ పాలన సాగుతోందనీ ఇక్కడ ఎలాంటి ఇబ్బందులూ, నిర్బంధాలు ఇక్కడ లేవన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలు, నెరవేర్చిన హామీలు, ఇచ్చిన ఇండ్లు ఎన్నో లెక్క చూసుకొని రా.. అని సవాల్ విసిరారు. కేటీఆర్ మిడుతల దండుతో ములుగుపై పడ్డారన్నారు. ఓడిపోయిన నాయకులు ములుగు వచ్చి డ్రామాలు చేస్తున్నారన్నారు. కనీసం చనిపోయిన వారి ఇంటికి వెళ్లి పరామర్శించని వారు రోడ్లపై డ్రామాలు చేస్తారా...? పోలీసులు శాంతియుత ధర్నాకు అనుమతిస్తే కన్వాయ్ ని అడ్డుకోవాలని కుట్ర చేశారన్నారు. ములుగు నియోజకవర్గంలో సీడ్ తో నష్టపోయిన 950మందికి కంపెనీల ప్రతినిధులతో నిధులు ఇప్పించేందుకు మంత్రి తుమ్మల, తాను వెళ్తుంటే అడ్డుకోవాలని చూస్తారా.. పదేళ్లలో మీరు ఎందరికి ఇండ్లు ఇచ్చారు.. రాష్ట్రంలో మీ నాయకులు ఇబ్బందులు పెడుతున్నారని ఎంతో మంది చనిపోయారు. బుట్టాయిగూడెం, చల్వాయిలో చనిపోయిన వారు ఎందుకు చనిపోయారో ముందు కారణాలు తెలుసుకోండి.. !!మతులను పరామర్శించని మీరు, మీ నాయకులు రోడ్లమీదికి వచ్చి డ్రామాలు చేస్తారా...? అన్నారు. 70ఏళ్ల చరిత్రలో పంచాయతీరాజ్ శాఖకు ఒక కోయ ఆడబిడ్డ మంత్రిగా ఉంటే అక్కసు వెళ్లగక్కుతు... నాకు ఒక్క అవకాశం వస్తే ఓర్చుకోలేవా కేటీఆర్ అన్నారు. నియోజక వర్గంలో నాపై పోటీ చేసిన ప్రతిపక్ష నాయకురాలిని సర్పంచ్ ను చేసింది నేను. పదవుల కోసం ఇతర పార్టీ వైపు పోయిన వారు కూడా మాట్లాడు తున్నారన్నారు. నియోజక వర్గంలో 60వేల అప్లికేషన్లు వస్తే 20వేలు నిజమైన లబ్ధిదారులుగా గుర్తించారు అధికారులు. వచ్చినవి 3500లు, మరో 1500 ఐటిడిఏ ద్వారా వచ్చాయి. మంత్రి పొంగులేటి మరో వెయ్యి, మొత్తం 6వేల ఇండ్లు ఇస్తున్నామన్నారు. ప్రజలు ఆలోచించాలి. బీఆర్ఎస్ మాయలో పడొద్దన్నారు. కావాలని పోలీసు రాజ్యం అంటున్నారు.. కెటీఆర్ నువ్వు మనిషివే అయితే వాస్తవాలు, నిజాలు మాట్లాడు.. గొడవలకు కాదు.. సమస్య పరిష్కారానికి కృషి చేయండి.. చిల్లర రాజకీయాలు మాట్లాడొద్దు. నీ చెల్లినే నీమీద మన్ను పోస్తోందన్నారు. నాతో పెట్టుకుంటే సర్వనాశనం అవుతారు. నేను ఒక్క దాన్నే, కుల, దన బలం లేదు.. ములుగు ప్రజలే నా బలం.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీల ఆశీస్సులు నాకు ఉన్నాయి. నియోజకవర్గ అభివృద్ధి కి సహకరించండని సీతక్క అన్నారు ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ఇందిరా మహిళా శక్తి సంబరాలు

మంగపేట జూలై8, ప్రభాతవార్త. జ్యోతి మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా స్థానిక రైతు వేదిక మంగపేట కార్యాలయంలో నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అడిషనల్ డీ ఆర్ డి ఓ గొట్టే శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా పథకం ద్వారా చేపట్టే కార్యక్రమాలు 202425 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన కార్యక్రమాల ప్రగతి, రానున్న 202526 ఆర్థిక సంవత్సరంలో కార్యచరణ ప్రణాళిక చేసుకొని మహిళా సంఘాల్లో ఉన్న సభ్యుల ఆర్థిక పరిస్థితి మెరుగుపరిచి వారి కుటుంబాల ఉపాధి, ఆలయం పెరిగేలా కృషి చేయాలని కోరినారు. అలానే నూతన స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసినట్లయితే ఆ సంఘం నకు రివాల్వింగ్ ఫండ్ రూపాయలు 15000 వస్తుందని చెప్పినారు. అలానే మండలంలో ఉన్న అన్ని స్వయం సహాయక సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాలు మంచు చేయాలని 202526 సంవత్సరంలో మంగపేట మండలం 40 కోట్ల ప్రగతి



సాధించాలని, ఆగిపోయిన సంఘాలు పున ర్గించాలని మరియు ఇందిరా మహిళా శక్తి సంబరాలు సంఘాలకు వడ్డీ లేని రుణం వర్తింప చేస్తారని, ఈ రాష్ట్ర ప్రభుత్వం అలానే ప్రతి సంఘంలో సభ్యురాలు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయలు బీమా వర్తింపచేస్తారు. అలానే సహజ మరణం ఐతే రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తారని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో మహిళా మణులు 1) స్కూల్ పిల్లలకు బట్టలు కుట్టించి వారి ఆదాయం మెరుగుపరుచుకున్నారని. 2) అమ్మ ఆదర్శ కమిటీ లలో ఉండి పాఠశాల మౌలిక వసతులు ఏర్పాటు చేశారని కొనియాడారు. అలానే అన్ని గ్రామ సంఘాల మహిళలు సామాజిక అంశాలు చేపట్టాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఎం పీ డీ ఓ బిద్రు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ముఖ్యంగా మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ఆర్థిక శక్తిగా బ్యాంకులను శాసించే స్థాయికి ఎదిగారని జ్యోతి మండల సమాఖ్య మహిళలకు ఇందిరా మహిళా శక్తి సంబరాలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ సి డీ ఎస్ సి డీ పి ఓ ప్రేమలత మాట్లాడుతూ ప్రతి గర్భిణి బాలింతలు మహిళ లు అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహారం తీసుకునే విధంగా విధంగా కృషి చేయాలని 03 సంవత్సరాలు పిల్లలు అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని కోరినారు. మనలో ఉన్న మహిళలు ఒక వ్యక్తిగా ఎదగాలని ఈ విజయం కృషి చేసిన సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశిష్ట సేవలు అందించిన సిబ్బందికి, మహిళలకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ పీ ఎం అప్పారావు, శ్రీనిధి ఆర్ ఎం అశోక్ , ఆన్ ఆర్ ఇ జి ఎస్ ఏ పీ ఓ అంకుష్ ,సీసీలు సత్యనారాయణ, సులోచన, మల్లీశ్వరి, జనార్దన్, శ్రీను, తార, భుజంగరావు మండల సమైక్య అధ్యక్షులు పూసం సావిత్రి, కార్యదర్శి బారసాని విజయ. మండల సమైక్య సిబ్బంది ప్రభాకర్, రమేష్ అన్ని గ్రామ సంఘాల వీ ఓ ఏ లు ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

## మండలంలో ఘనంగా వై.ఎస్.ఆర్. 76వ జయంతి వేడుకలు.

గోవిందరావుపేట ప్రభాతవార్త. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ ప్రాంతంలో ఇందిరాగాంధీ విగ్రహం ఎదుట దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డా,, వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుక లను మంగళవారం ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్



నాయకులు పెండెం శ్రీకాంత్ ఆధ్వర్యంలో వై.ఎస్.ఆర్.కి ఘన నివాళి కార్యక్రమం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాలులు అర్పించారు. ఈ సందర్భముగా వెంకటకృష్ణ మాట్లాడుతూ, మహానేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.ఆర్ రాష్ట్ర సీఎంగా ఉన్న రోజులు ఆయన రూపొందించిన పథకాలు దేశానికే దిక్సూచీల మారాయని, ముఖ్యంగా రైతులకు ఉచిత విద్యుత్ పథకం, రైతులకు ఏక కాలంలో పంట రుణమాఫీ, 104, 108 అత్యవసర వైద్య సేవలు, ఆరోగ్య శ్రీ, విద్యార్థులకు ఫీజ్ రీఇంబార్సుమెంట్ పథకం ద్వారా పేదలకు ఉన్నత విద్యను అందించడం, అర్హత కలిగిన ప్రతి వారికి ఇందిరమ్మ ఇండ్లు పథకం, ఇందిర జల ప్రభ ద్వారా పేదలకు బోర్లు వేయించడం లాంటి అత్యున్నత పథకాలతో దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆత్మ గౌరవాన్ని పెంచి, దేశం మొత్తం గర్వించదగ్గ నాయకుడిగా మన్ననలు పొందాడని కొనియాడారు. ఆయన వ్యూహాత్మకంగా, ప్రతిష్టాత్మకంగా, ప్రణాళిక బద్ధంగా చేసిన ప్రతి ఒక్క పథకం విజయవంతం అయి పేదల పాలిట పెన్నిధి వై.ఎస్.ఆర్. అయ్యారని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**ఏజెన్సీ ప్రాంతంలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులు వసూలు...**
**అమలుకు నోచుకోని విద్య హక్కు చట్టం..**
**ప్రైవేటు పాఠశాలల్లో 25శాతం సీట్లు ఆదివాసులకు కేటాయించాలి..**
**జీవిసీ జిల్లా అధ్యక్షుడు... పూనెం ప్రతాప్**

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో (వెంకటాపురం), ప్రభాత వార్త: ఏజెన్సీ లో ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్ళ పై చర్యలు తీసుకోవాలని జీవిసీ జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ అన్నారు. గొండ్వాన సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ములుగు జిల్లా వ్యాప్తంగా ఏజెన్సీ మండలాల్లో ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలన్నారు. అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వెంకటాపురం మండలంలో కొన్ని ప్రైవేట్



పాఠశాలలో కనీస క్రీడా ప్రాంగణాలు కూడా లేకుండా విద్యా సంస్థలు నడుపుతున్నారని ఆ పాఠశాల లపై చర్యలు శూన్యం అన్నారు.ప్రైవేటు విద్యాసంస్థలు విద్యా ప్రమాణాలు పాటించకుండా సంపాదనే లక్ష్యంగా విద్యను వ్యాపారంగా మార్చుతున్నారన్నారు. అధిక మొత్తంలో డొనేషన్ల పేరుతో ఫీజులను గుంజుతూ పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ఏ ఒక్క ప్రైవేట్ విద్యాసంస్థపై అధికారులు చర్యలు తీసుకునే సాహసం చేయలేకపోతున్నారని దీని అంతర్యం ఏమిటో విద్యాశాఖ అధికారులే సమాధానం చెప్పాలన్నారు. ఇరుకు గదుల్లో పాఠాలు నిర్వహించడం అధికారులు గమనించాలన్నారు. అర్హతలు లేని ఉపాధ్యాయులను తక్కువ జీతభత్యాలకు నియమించుకోవడం విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడవడమే అన్నారు. స్కూల్ యూనిఫార్మ్, బుక్స్ పాఠశాలలోనే అమ్ముతూ మరో విధంగా దోపిడి చేస్తున్నారని మండిపడ్డారు. విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరి మూలంగా ప్రభుత్వ బడులు నిర్వీర్యానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మేల్కొని విద్యాహక్కు చట్టం అమలు చేయాలనీ అధికారులను కోరారు. ప్రైవేటు విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు.త్వరలో ఈ అంశం పై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కణితి సురేష్ ,పూనెం గోపాల్,కోరం నాగరాజు ,యాలం నరేంద్ర, సోడి శివ కుమార్, మొడెం లక్ష్మణ్,కోడిపే శ్రీను, గట్టుపల్లి గౌతమ్,చిక్కుడు విషన్ పాల్గొన్నారు.

## రసాభాసగా గ్రామసభ

**పాల్గొన్న వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు**

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప): మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం పంచాయతీ కార్యదర్శి గుగులోత్ చందులాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామసభ రసాభాసగా జరిగింది. వివిధ



శాఖల అధికారులు, గ్రామ యువకులు, గ్రామ ప్రజలు పాల్గొని గ్రామ పంచాయతీ బడ్జెట్ మరియు ఆర్థిక నివేదికలు, గ్రామ అభివృద్ధి ప్రణాళికలు మరియు కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామంలోని సమస్యలు మరియు వాటి పరిష్కారాలు, ఇతర ముఖ్యమైన విషయాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ్ భారత్ మిషన్ జిల్లా కోఆర్డినేటర్ షర్ఫున్నీసా హాజరై మాట్లాడుతూ.. పరిశుభ్రత మరియు పరిశుభ్రతను సమగ్రంగా ప్రోత్సహించాలని, ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలని, పర్యావరణానికి అనుకూలమైన పారిశుధ్య పద్ధతుల వాడకాన్ని ప్రోత్సహించాలని, ప్రతి ఇంటికి మరుగుదొడ్లు ఉండాలని, గతంలో లేనివారు కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రోత్సాహకం ద్వారా మరుగుదొడ్లు నిర్మించుకోవాలని అన్నారు. అనంతరం ఏపివో రాజు మాట్లాడుతూ.. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయాలని, ప్రభుత్వ పథకంలో భాగంగా ప్రతి ఒక్క ఇంటికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, ఇంటి పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం గ్రామ అభివృద్ధి పనులపై యువకులు ప్రశ్నించగా సానుకూలంగా స్పందించిన పంచాయతీ కార్యదర్శి చందులాల్ వీధి లైట్లు ఏర్పాటు, డ్రైనేజీ, మిషన్ భగీరథ నీళ్ళ, వివిధ అభివృద్ధి పనులను తమకు అందిస్తానని హామీ ఇచ్చి, ఎలాంటి సమస్యలు ఉన్న ఫిర్యాదు ద్వారా తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీనివాస్, అంగన్వాడీ, పోలీసు, ఆశా, గ్రామ పంచాయతీ సిబ్బందిలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం 2007 పకడ్బందీగా అమలు

**ఎన్. వెంకటేశ్,రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్.**

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త, ములుగు జిల్లాలో తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ సంక్షేమ చట్టం, 2007 ను పకడ్బందీగా అమలు చేస్తున్నామని రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీఓ) ఎన్. వెంకటేశ్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు.తల్లిదండ్రులు, వృద్ధుల హక్కులు, వారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు డివిజన్ లోని తహసీల్దార్లు,న్యాయ బృందాలతో సమన్వయం చేసుకుంటూ గత 6 నెలల్లో 28 ఫిర్యాదులను స్వీకరించి 24 ఫిర్యాదులకి ఉత్తర్వులు జారీ చేయగా మిగతా 4 విచారణ దశలో ఉన్నాయని ఆయన తెలిపారు.పరిష్కరించిన ఫిర్యాదులలో 2 కేసులలో వారసుల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయబడిన భూములను తిరిగి వారి తల్లితండ్రులు పేరు మీద బదిలీ చేయడానికి ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు.వృద్ధుల పట్ల నిర్లక్ష్యం చేసిన వారసులకు నెలవారీ పోషణ ఖర్చుగా రూ.3000/ నుంచి రూ.10,000/ వరకు సంబంధిత తల్లిదండ్రులు, వృద్ధుల ఖాతాలో జమ చేయాలన్న ఆదేశాలు జారీతో అనేక కేసులు విజయవంతంగా పరిష్కారమై, వృద్ధుల పోషణ, రక్షణ సుస్థిరంగా అమలయ్యాయన్నారు. వృద్ధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన లేదా



వేధింపులకు పాల్పడ్డవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ స్పష్టం చేశారు.పోషణ ఖర్చులు చెల్లించని వారసులపై తల్లిదండ్రులు పోషణ, వృద్ధుల సంక్షేమ చట్టం, 2007 ప్రకారం ఒక నెల జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు.ఈ సందర్భంలో తహశీల్దార్లకు వ్యక్తిగతంగా ఇటువంటి కేసులను పర్యవేక్షి స్తూ చట్టపరంగా తక్షణ చర్యలు తీసు కోవాలని సూచించారు. ప్రజలందరూ వృద్ధులను గౌరవించి, వారి సంక్షేమం కోసం సహకరించాలని ఆర్డీఓ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేసారు.వృద్ధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన లేదా వేధింపులకు పాల్పడ్డవారిపై ఫిర్యాదులు ఇవ్వాలనుకున్న వృద్ధులు తాహసీల్దార్ లేదా ఆర్డీఓ కార్యాలయాన్ని నేరుగా సంప్రదించవచ్చని ఆర్డీఓ పేర్కొన్నారు.

## ఘనంగా సీత్లా పండగ

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప): మండలంలోని ఇంచెంచెర్వుపల్లి!! గ్రామంలో బంజారాలు జరుపుకునే మొదటి పండగ సీత్లా ప్రతి ఏటా ఆషాడ మాసంలో వస్తుంది. ఈ సందర్భంగా గ్రామంలోని బంజారా మహిళలందరూ సీత్లా భవాని మాతకు పూజలు చేసి నూతనంగా సీత్లా భవాని కొత్త విగ్రహాలను ఊరు ప్రారంభంలో ఉన్న వేప చెట్టు కింద నిలుపుకొని వారి సాంప్రదాయం ప్రకారం బంజారా వేషధారణలో భవాని మాతకు ఘనంగా పూజలు చేసి గ్రామస్తులు, పశుసంపద ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని వారు



సీత్లా భవాని మాతను వేడుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంజారా పెద్దలు, గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.

# నేడు జాతీయ సార్వత్రిక సమ్మె

## విజయవంతం చేయాలని కార్మిక సంఘాల పిలుపు

## నేడు సింగరేణిలో సైతం సమ్మె

**భూపాలపల్లి, జూలై08, ప్రభాతవార్త**

కేంద్రంలోని బీజేపీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9న జాతీయ సార్వత్రిక సమ్మెకు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు ఇచ్చింది. దేశంలోని సంఘటిత, అసంఘటిత రంగంలోని సుమారు 152 ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న సుమారు 90 కోట్ల మంది ఉద్యోగులు సమ్మెకు బాటపట్టనున్నాయి. ఈ సమ్మెలో ప్రధానంగా సింగరేణి, పోస్టల్, రైల్వేలు, విద్యుత్, ఎల్ఐసి తదితర రంగాలకు చెందిన ఉద్యోగులు సమ్మెలో పాల్గొననున్నాయి. ఒకరోజు సమ్మెలో పలు రంగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొంటున్న క్రమంలో పలు సేవలు నిలవనున్నాయి. సింగరేణిలో సమ్మెను విజయవంతం చేయాలని ఇప్పటికే ఏఐటియుసి, ఐఎన్‌టియుసి, సీఐటియు, టీబీజీకేఎస్, ఐఎఫ్‌టియు తదితర సంఘాలు సమ్మెకు పిలుపు ఇవ్వటం జరిగింది. భూపాలపల్లి ఏరియాలోని సింగరేణిలో సమ్మెను విజయవంతం చేయటం కోసం గేట్ మీటింగ్‌లు నిర్వహించటం జరిగింది.

**ప్రధాన డిమాండ్లు :** కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి. సింగరేణిలో నూతన బొగ్గు గనులను ఏర్పాటు చేయాలి.సింగరేణి కార్మికులకు సొంతింటి పథకంను అమలు చేయాలి.మారు పేర్ల సమస్యను పరిష్కరించాలి.పెర్క్స్ మీద ఇన్‌కంటాక్స్‌ను రద్దు చేయాలి. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం ప్రతి నెల రూ. 26000 చెల్లించాలి. ప్రతి కార్మికునికి కనీస పెన్షన్ రూ. 9 వేలు తగ్గకుండా చెల్లించాలి. ప్రభుత్వరంగ సంస్థలు, ప్రభుత్వ విభాగాల ప్రవేటీకరణను నిలుపుదల చేయాలి.విద్యుత్ బిల్లు 2022ను ఉపసంహరించుకోవాలి. అటవీ హక్కు చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి. అన్ని తరగతుల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి. ధరల పెరుగుదలను నియంత్రించాలి.పెట్రోలియం ఉత్పత్తులు, వంట గ్యాస్‌పై సెంట్రల్ ఎక్సైజ్ పన్నును తగ్గించాలి.అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు కనీసమద్దతు ధర నిర్ధారించాలి. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించాలి.

**సింగరేణిలో సైతం సమ్మె :** ఉత్తర తెలంగాణలో ఉన్న ఏకైక భారీ పరిశ్రమ సింగరేణిలో సైతం ఒకరోజు సమ్మెకు కార్మికులు సైతం సిద్ధం అయ్యారు. సింగరేణిలో సమ్మెతో ఓపెన్‌కాస్టు, అండర్‌గ్రౌండ్ గనులలో ఉత్పత్తి నిలిచిపోనున్నది. ఒకరోజు సమ్మెతో సింగరేణి కార్మికులకు ఎటువంటి ప్రయోజనం చేకూరదని, సమ్మెకు దూరంగా ఉండాలని కార్మికులకు సింగరేణి యాజమాన్యం విజ్ఞప్తి చేసింది.

**పోస్టల్ శాఖలో సైతం సమ్మె :** దేశంలోని తపాలశాఖలో పనిచేస్తున్న గ్రామీణ తపాల ఉద్యోగులు సమ్మెలో పాల్గొనాలని పోస్టల్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు ఇవ్వటం జరిగింది. దీంతో దేశ వ్యాప్తంగా పనిచేస్తున్న గ్రామీణ తపాల శాఖ ఉద్యోగులు ఈనెల 9న జరపతలపెట్టిన సమ్మెకు మద్దతు పలికాయి. దీంతో తపాల సేవలు సైతం నిలవనున్నాయి.

**సమ్మెలో పాల్గొనాలి.... బొద్దున వెంకటేశ్వర్లు, ఏఐజిడిఎస్‌యు జాతీయ నాయకుడు**



కేంద్రంలోని బీజేపీ అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా పోస్టల్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు సమ్మెలో పాల్గొనాలని ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ జాతీయ అధ్యక్షులు బొద్దున వెంకటేశ్వర్లు పిలుపు ఇచ్చారు. సమ్మెలో భాగంగా హన్మకొండ పోస్టల్ డివిజన్ కార్యాలయం ముందు నిర్వహించే శిబిరంకు సకాలంలో హాజరు కావాలని కోరారు.

**సింగరేణి కార్మికులు సమ్మెకు మద్దతు పలకాలి... వసునూటి రాజేందర్, ఐఎన్‌టియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి..**



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక సంఘాల జేఏసి పిలుపు మేరకు సింగరేణి కార్మికులు మద్దతు పలికి విధులకు దూరంగా ఉండాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

**నూతన గనులను చేపట్టాలి.... కొరిమి రాజ్‌కుమార్, ఏఐటియుసి కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి**



సింగరేణి యాజమాన్యం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నూతన బొగ్గు గనులను చేపట్టి నిరుద్యోగులైన యువతకు ఉపాధి అవకాశాలను మెరుగు పరచాలి. దేశంలోని బొగ్గు బ్లాక్‌లను బహిరంగ వేలంలో విక్రయించకుండా సింగరేణి వంటి ప్రభుత్వ రంగ సంస్థలకు కేటాయించాలి.

**కనీస వేతనాలు అమలు చేయాలి....కంపేటి రాజయ్య, సీఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు**



సంఘటిత, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయటంతో పాటు నెలకు వేతనం కనీసం రూ. 26 వేలు చెల్లించాలని కోరారు. అదే విధంగా సమాన పనికి సమాన వేతనం అమలు చేయటంతో పాటు కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి.

# ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**భూపాలపల్లి, జూలై 08, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జిల్లా విద్యాశాఖ అధికారి యం రాజేందర్ అధ్యక్షతన డిఆర్‌డిఏ పిడి బాలకృష్ణ సమన్వయంతో ఉల్లాస్ కార్యక్రమం పై సమీక్ష సమావేశము కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి హాజరై మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి వయోజనులను అక్షరాస్యత క్రమము పెంచే దిశగా ఈ కార్యక్రమము కొనసాగుతుందని ప్రతి గ్రామము మండలంలో వయోజనులలో నిరక్షరాస్యులను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చి దిద్దడానికి అందరూ కృషి చేయాలని కోరారు. చదువుకోవాలని కోరిక గల వారికి ఉజ్వల భవిష్యత్తును తెలంగాణ ఓపెన్ స్కూల్ విద్యావకాశాన్ని కల్పిస్తుందని అన్నారు. ముఖ్యంగా బాలికలు, మహిళలు, గ్రామీణ యువత, పనిచేసే స్త్రీ, పురుషులు, ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనారిటీలు మరియు ఇతరులకు విద్యను అందించడమే తెలంగాణ



ఓపెన్ స్కూల్ యొక్క ముఖ్య ఉద్దేశం అని, అందరికీ విద్యను అందించే ఉద్దేశంతో తెలంగాణ ఓపెన్ స్కూల్ 200809 విద్యా సంవత్సరం నుండి పదవ తరగతి కోర్సును అందిస్తుందన్నారు. 201011 నుండి తెలంగాణ ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ ను కోర్సును ప్రారంభించిందని తెలియజేశారు. కమ్యూనిటీ మొబైలైజ్ అధికారి సామల రమేష్ మాట్లాడుతూ అక్షరాస్యత తోనే అభివృద్ధిని సాధించగలమని అందుకు అనుగుణంగా మండల పరిధిలోని మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ పరిధిలోని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, పాఠశాల పరిధిలోని ప్రధానోపాధ్యాయులు అందరము ఉమ్మడిగా పనిచేసి తమ తమ పరిధిలోగల వయోజనులందరిని అక్షరాస్యతులుగా చేసినట్లయితే దేశ పురోభివృద్ధిలో వారి పాత్ర గణనీయంగా ఉంటుందని, దానివల్ల దేశ ఆర్థిక, సామాజిక పరిస్థితులు మెరుగవుతాయని మీ అందరూ వీటికి అనుగుణంగా పనిచేసి మన జిల్లాను ముందు వరసలో నిలపాలని వారు ప్రత్యేకంగా కోరినారు. పూర్వపు వరంగల్ జిల్లా సార్వత్రిక విద్యాపీఠం కోఆర్డినేటర్ సదానందం మాట్లాడుతూ వయోజనులలో గుర్తించిన నిరక్షరాస్యులను పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ లలో ప్రవేశము పొందడానికి వారిని గుర్తించి సంబంధిత మండలంలోని పాఠశాలలో కోఆర్డినేటర్ కు సార్వత్రిక విద్యాపీఠము పదవ తరగతి, ఇంటర్మీడియట్లలో చేర్పించవలసిందిగా వారు కోరినారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య విభాగ కోఆర్డినేటర్ వేణుగోపాల్, జిల్లాలోని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సి ఆర్ పి లు డిఆర్‌డిఏ ఏపీఎంలు, సీసీలు పాల్గొన్నారు.

# గిరిజన తండాల్లో సీత్లా భవాని వేడుకలు

**చెన్నారావుపేట, జులై 8, ప్రభాతవార్త**

సీత్లాభవాని పండుగ వేడుకలు గిరిజనులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ వేడుకలను పురస్కరించుకొని మండలంలోని వివిధ గిరిజన గ్రామాలు తండాల్లో స్థానిక గిరిజన పెద్దలు సందడి చేశారు. తండ పొలిమేరల్లో సీత్లాభవాని వద్ద పశువులను దాటించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాడిపంటలతో కుటుంబ సభ్యులంతా చల్లగా ఉండాలంటూ గిరిజనులు



వారి ఆరాధ్య దైవాన్ని వేడుకున్నారు. కాగా ఈర్యతండాలో గ్రామ పెద్దలు గుగులోతు రాజు, అజ్మీర జంపయ్య, సేవలాల్ సేన మండల అధ్యక్షులు గుగులోతు రాజేందర్, గుగులోతు రవి, బానోతు కిష్టు, బానోతు అమృ తదితరులు పాల్గొన్నారు. అలాగే జల్లి గ్రామ శివారు తండాలో ఈ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కొర్ర మోహన్, బానోతు బాలు, కొర్ర శ్రీను, బాదావత్ రాజు, అజ్మీర శంకర్, భూక్యా సంతోష్, కొర్ర బాబు, దారావత్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మహానేత వైయస్సార్ జయంతి వేడుక

**భూపాలపల్లి, జూలై 08, ప్రభాతవార్త**

దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా గణపురం మండల కేంద్రంలోని పిఎసిఎస్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వైయస్సార్ జయంతి వేడుకకు ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రాన్ని సంక్షేమ యుగానికి తీసుకెళ్లిన మహానేత,అభివృద్ధికి దిశా నిర్దేశం చేసిన నాయకుడు, రైతు బంధువుగా,ప్రజల ఆశయ నాయకుడిగా చిరస్మరణీయుడైన వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. ముఖ్యమంత్రిగా అందించిన సేవలు ప్రజల హృదయాల్లో చిరకాలం నిలిచిపోతాయని వారి ఆశయాలను కొనసాగిస్తూ వారి అడుగుజాడల్లో ప్రజాపాలన సాగిస్తున్నామని అన్నారు. పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రజా సంక్షేమమే విధానంగా ప్రభుత్వం నడవాలని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని అన్నారు.

# రైతులకు అందుబాటులో యూరియా నిల్వలు

**చెన్నారావుపేట, జులై 8, ప్రభాతవార్త**

రైతులకు యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా నిరంతరం చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారిని అనురాధ అన్నారు.మండలంలోని అమీనాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని మంగళవారం సందర్శించారు. సహకార సంఘంలోని రికార్డులు రిజిస్టర్లతో పాటు ఎరువుల నిల్వలు ఏ విధంగా ఉన్నాయో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు మాట్లాడుతూ యూరియా లేదని రైతులు ఆందోళన చెందకూడదన్నారు. జిల్లా నుండి అన్ని సహకార సంఘాలకు ఎరువుల సరఫరా కొనసాగుతుందన్నారు. సహకార సంఘాలు సకాలంలో ఎరువులు అందేలా చూడాలన్నారు. అలాగే రైతులు సాధ్యమైనంత వరకు ఎరువుల వాడకం తగ్గించడం మంచిదన్నారు. సంఘ అధ్యక్షులు మురహరి రవి, సీఈవో రమేష్, సిబ్బంది ఎల్లయ్య, అశోక్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నగరం లోని లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించండి

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

వర్షాకాలం నేపథ్యం లో నగరం లోని లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. మంగళవారం హన్మకొండలోని ఎస్ బి హెచ్ కాలనీ ప్రశాంత్ నగర్ వడ్డేపల్లి చెరువు కట్ట సమీపం లోని డ్రైన్ లలో పూడిక తీత ప్రక్రియ తోపాటు వరంగల్ మైసయ్య నగర్ శివ నగర్ వాటర్ ట్యాంక్ ప్రాంతాల్లో మేయర్ క్షేత్ర స్థాయి లో సందర్శించి పరిశీలన చేసి సమర్ధవంతం గా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా హనుమకొండ లోని ఎస్ బి హెచ్ కాలనీ ప్రశాంత్ నగర్ ప్రాంతాలలో డీసిల్టేషన్ ప్రక్రియను పరిశీలించి శానిటేషన్ అధికారులకు తగు సూచనలు చేస్తూ మరో మారు డిసిల్టేషన్ పూర్తి చేసి జాలీలు(మెష్ లు ) పూర్తి స్థాయి లో ఏర్పాటు చేయాలని వడ్డేపల్లి చెరువు ప్రాంతంలో గల రోడ్ పక్కన గల డ్రైన్ లను క్లీన్ చేస్తూ తెలంగాణ జంక్షన్ నుండి ఫాతిమా జంక్షన్ వరకు నీరు నిలువ కుండ కచ్చా కాలువ



తీయాలని శానిటేషన్ అధికారులకు సూచించిన మేయర్ ఇంజనీరింగ్ అధికారులు ఇట్టి నిర్మాణానికి కావాల్సిన అంచనాలను తయారు చేయాలని డి ఈ ను ఆదేశించారు. అనంతరం వరంగల్ ప్రాంతంలోని 35 వ డివిజన్ పరిధిలో గల మైసయ్య నగర్ ప్రాంతం లో సందర్శించి అగర్తల కట్ట వద్ద కుంట చుట్టూ కందకం తీసి చుట్టు మొక్కలతో (జియో)ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం ద్వారా భూగర్భ జలాలు వృద్ధి చెందడం తో పాటు ఈ ప్రాంతం ఆక్రమణకు గురికాకుండా వరదల నుండి రక్షణ గా నిలుస్తుందని ఇట్టి ఏర్పాటు కు అంచనాలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పుప్పాలగుట్ట శ్మశాన వాటిక వద్ద పొదలు (భూషేష్) శుభ్రం చేయించాలని మేయర్ అన్నారు. శివ నగర్ వాటర్ ట్యాంక్ ప్రాంతం లో సందర్శించి సిబ్బంది అటెండెన్స్ ను పరిశీలించిన మేయర్ హాజరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసి తగు సూచనలు చేస్తూ వర్షాకాలం నేపథ్యంలో సిబ్బంది తప్పకుండా రక్షణ కోసం రెయిన్ కోట్లు ధరించాలని, పారిశుద్య సిబ్బంది కోసం వర్షాకాలంలో రెయిన్ కోట్లతో పాటు చలికాలంలో రక్షణ కోసం స్వెటర్లు వేసవికాలంలో టోపీలను బల్దియా అందించిందని దీనితో పాటు సిబ్బంది వ్యక్తిగత రక్షణ కోసం పి పి పి కిట్లను అందిస్తున్నామని వాటిని ధరించి ఆరోగ్య సంరక్షణ చేసుకుంటూ విధులు నిర్వహించాలని ప్రతి రోజు నాలుగు సార్లు సమయం ప్రకారం అటెండెన్స్ నమోదు చేయాలని ఈ సందర్భం గా మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ కుమార్ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి ఎస్ ఈ మహేందర్ ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఏ సి పి ఖలీల్ డి ఈ సారంగం సానిటరీ సూపర్ వైజర్ లు నరేందర్ భాస్కర్ ఏ ఈ మేనకా తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## సౌండ్ పొల్యూషన్ చట్టరీత్య నేరం

**సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు**

**ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు**

వరంగల్ క్రైం జూలై 8 ప్రభాతవార్త



ద్విచక్ర వాహనాలకు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసినా వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానికిపై క్రిమినల్ చర్యలు తీసుకోబ డుతాయని వరంగల్ కమిషనరేట్ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు వాహనదారులను హెచ్చరించారు. మంగళవారం కేయుసి జంక్షన్ వద్ద అధిక శబ్ధం చేసే ద్విచక్రవాహన సైలెన్సర్లను రోడ్ రోలర్‌తో ధ్వంసం చేసారు. ఇందులో భాగంగా గత మూడు నెలల కాలంలో ట్రైసిటీ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక తనీఖీల్లో నిబంధనలు విరుద్ధంగా అధిక శబ్ధం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటు చేసిన ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటి నుండి మార్పు చేసిన సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. వాహన దారులకు కౌన్సిలింగ్ నిర్వహించి వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధించారు. తొలగించిన సైలెన్సర్లను మరోమారు వినియోగించకుండా రోడ్ రోలర్ సాయంతో 311కు పైగా ద్వంసం చేసారు. ధ్వంసం చేసిన సైలెన్సర్లలో హనుమకొండకు చెందినవి 275 కాగా కాజీపేట 111 వరంగల్ 75 వున్నాయి. అనంతరం ట్రాఫిక్ అదనపు డీసీపీ మాట్లాడుతూ సిపి అదేశాల మేరకు నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమని, శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజారోగ్యాన్ని దృష్టిలో వుంచుకోని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి తనీఖీలు చేపట్టడం. జరిగింది. ద్విచక్ర వాహనదారులకు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే. వినియోగించాలని, ఎవరైన వాహనదారుడు సైలెన్సర్ మార్పు చేసే వారిపై పోలీసులు తీసులు క్రిమినల్ చర్యలు తీసుకోబడటంతో పాటు వాహనదారులకు ఆర్టీఐ ద్వారా 03 నెలలు లైసెన్సు రద్దు చేయడం వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుంది. మెకానిక్లులు ఎట్టి పరిస్థితిలో ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ల మార్పుకు ప్రోత్సహించవద్దని, సైలెన్సర్ల మార్పుకు సహకరించిన మెకానిక్లపై క్రిమినల్ చర్యలు ఉంటాయని తెలియజేసారు. ఈ కార్యక్రమములోట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, వరంగల్, హనుమకొండ, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, సీతారెడ్డి, వెంకన్న ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గోన్నారు.



# వైయస్ రాజశేఖర్‌రెడ్డి సేవలు చిరస్మరణీయం

సంగెం, జులై 8, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి డా.వైయస్ రాజశేఖర్‌రెడ్డి సేవలు చిరస్మరణీయమని సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి వైయస్ఆర్ సేవలను కొనియాడారు. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేష్ ముఖ్యమంత్రి దివంగత నేత డా.వైయస్‌రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా సంగెం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్ ఆధ్వర్యంలో వైయస్ఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి వైయస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం మండల కేంద్రంలో వృద్దులకు, మహిళలకు పండ్ల పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి రథసారథిగా ఉంటూ రెండు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి ముఖ్యమంత్రి హోదాలో



వైయస్‌రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేష్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతున్న తరుణంలో అకాలమరణం పొందడం నేడు రెండు తెలుగు రాష్ట్రాలు జీర్ణించుకోలేని బాదతో నేటికి ప్రజలు వైయస్ఆర్‌ను స్మరించుకోవడం ఆయన చేసిన సేవలే ఆదర్శంగా నిలిచాయని మాధవరెడ్డి నీళ్ల చెమ్మగిల్లుతున్న వైయస్ చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన పదస్పందన తడబాటుతో తన బాదతాత్పర్యాన్ని ఆయన వ్యక్తం చేశారు. నాడు వైయస్ఆర్ ప్రమాదానికి గురికాకుండా బ్రతికి ఉంటే ఆనాడు కేసిఆర్ కుటుంబం అంటేనే తెలంగాణలో ఎవరికి తెలియదని వైయస్ బ్రతికి ఉంటే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం తెచ్చేవాడని రెండు తెలుగు రాష్ట్రాలను తమ రెండు కళ్లుగా చూసుకునేవారని రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండేదని ఈ రెండు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండేవని ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు. ఉమ్మడి తెలంగాణ రాష్ట్రాల ప్రజలు వైయస్ఆర్‌ను ఏనాడు మరిచిపోరని బడుగు బలహీన వర్గాల పితామహుడిగా తమ గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాడని ఆయన అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో వైయస్ జయంతి, వర్ధంతిని అధికారికంగా జరుపుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి సాంబయ్యగౌడ్, మునుకుంట్ల రవి, కందకట్ల నరహరి, జగన్నాథచారి, మండల మాజీ కిసాన్‌సెల్ అధ్యక్షులు నాంపెల్లి రాంబాబు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి.పాషా, మండల నాయకులు ఆగపాటి రాజ్‌కుమార్, మహిళా సంఘాల నాయకులు తదితరులు కాంగ్రెస్ యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

**పరకాల శాసనసభ్యులు**

**రేవూరి ప్రకాశ్ రెడ్డి**

నడికూడ, జులై 8,ప్రభాతవార్త:

నడికూడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యక్రమం నందు మండల పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అధికారులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. అంతకముందు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు. అనంతరం గ్రామాల వారిగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై అధికారులు, ఇందిరమ్మ కమిటీ కలిసి సమీక్షి ంచారు. ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే లక్ష ్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ



ఇండ్లను దశలవారీగా మంజూరు చేస్తామని అన్నారు. మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకుంటే అదనంగా ఆ గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి దశలవారీగా బిల్లులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇస్తుందన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధన మేరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదింటి వాడి సొంతకాల నెరవేరుతుందని, ఇందిరమ్మ ఇండ్ల మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో నడికూడ ఎంపిడిఓ విమల, ఎమ్మార్వో రవీందర్ రెడ్డి, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట

- ఇంటర్ అడ్మిషన్లు పెరగాలి

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వ విద్యాసంస్థలలోనే ఉచితంగా మెరుగైన విద్య దొరుకుతుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో ఇంటర్ అడ్మిషన్‌లపై ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లతో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ రివ్యూలో కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ అడ్మిషన్ల కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఎన్‌రోల్ మెంట్, మైనర్ రిపేర్లు, విద్యార్థుల వసతి, ఇతర మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై కలెక్టర్ చర్చించి అధికారులకు పలుసూచనలు చేశారు. జూనియర్ కళాశాలలో పూర్తి స్థాయి అడ్మిషన్స్‌లు జరిగేలా చర్యలు తీసుకోవాలని, పదవ తరగతి పాస్‌అయిన ప్రతీ విద్యార్థి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అవసరం ఉన్న విద్యార్థులకు వివిధ సంక్షేమ హాస్టల్‌లో వసతి సౌకర్యాలను కూడా కల్పించాలన్నారు. జూనియర్ కళాశాలలో సివిల్‌వర్క్స్, విద్యుత్ సరఫరా, పారిశుధ్య, నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల కల్పన, మైనర్ రిపేర్ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, నిధులను సద్వినియోగం చేసుకుంటూ మరమ్మత్తు పనులు పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా అన్ని కళాశాలలో సౌకర్యాలు ఉండాలన్నారు. లెక్చరర్స్ కూడా సకాలంలో కళాశాలకు హాజరు కావాలన్నారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల సామర్థ్యాన్ని పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్, డి.ఈ.ఓ, వివిధ సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# మహిళల ఎదుగుదలే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

బచ్చన్నపేట, జూలై 8 ప్రభాతవార్త : మహిళా శక్తి ద్వారా మహిళల ఎదుగుదలే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి రామారావు నాయక్ స్పష్టం చేశారు. మంగళవారం మండలకేంద్రంలోని రైతు వేదికలో ఏపీఎం నాగేశ్వరరావు, మహిళ సంఘాల అధ్యక్షురాలు పచ్చిమడ్ల స్వప్న అధ్యక్షతన మహిళాశక్తి సంబరాల కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి తహసీల్దార్ రామానుజాచారి, ఎంపీడీవో మల్లికార్జున్ హాజరయ్యారు. అంగన్వాడి చిన్నారులకు పౌష్టికాహారంకోసం ప్రతిమహిళా పిడికెడు పప్పు సమకూర్చడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ వరకు మండలంలోని పలు గ్రామాలలోను ఇందిరా మహిళాశక్తి సంబరాలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు, మహిళా సంఘాల సభ్యుల సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. నేడు 9న గ్రామ సమాఖ్య సభ్యులతో సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్, సోలార్ పవర్ ప్లాంట్‌ల ఏర్పాటు, పెట్రోల్ పంపుల నిర్వాహణ, చేపల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, పాల డైరీ ఏర్పాటుకు ప్రోత్సహిస్తూ మహిళల ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండలంలో ఈ ఏడాది మహిళాశక్తి ద్వారా నిధులు రూ.2,18,96000లతో మహిళా గ్రూపులకు వడ్డీలేని రుణాలు అందించడం జరుగుతుందన్నారు. మండలంలో మహిళా సంఘాలకు స్వయం ఉపాధి కింద నిధులు కేటాయించడం, ఊరూరా ఐకెపి ధాన్యం



కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం కమిషన్లు మహిళలకు కేటాయించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మహిళలకు మరిన్ని వడ్డీ లేని రుణాలు అందించి మహిళలను ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. సంఘాల్లో నమోదు కాని మహిళలను గుర్తించి చేర్పించాలని, ఇందిరా మహిళా శక్తి సంబరాలను విజయవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రామారావు నాయక్, తహసిల్దార్ రామానుజాచారి, ఎంపీడీవో మల్లికార్జున్, ఏపీఎం నాగేశ్వరరావు, ఏపీఓ కృష్ణ, పిహెచ్‌సీ డాక్టర్, సీసీలు, నర్సింహులు, విజయలక్ష్మీ, సత్యనారాయణ, తిరుమల, పలు గ్రామాల వివోఏలు, ఎంఎస్ఏ మహిళలు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే కడియం జన్మదిన వేడుకలు

రఘునాథపల్లి, జూలై 8 ప్రభాతవార్త : స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదిన వేడుకలను రఘునాథపల్లి మండలకేంద్రంలో పెద్దఎత్తున నిర్వహించారు. మంగళవారం రఘునాథపల్లి మండలకేంద్రంలోని బస్టాండ్ వద్ద మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్లరవి గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కడియం అభిమానుల సమక్షంలో కేక్‌కట్ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రిగా ఉన్న కడియం శ్రీహరి దేవాదుల ప్రాజెక్టును రూపకల్పన చేసి



నియోజకవర్గానికి గోదావరి జలాలను అందించారని అన్నారు. రానున్న రోజుల్లో కడియం శ్రీహరి నాయకత్వంలో రఘునాథపల్లి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లింగాలజగదీష్ చందర్‌రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసంపల్లి లింగాజీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మేకల నరేందర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోనాసి క్రాంతి, మాజీ జెడ్పీటీసీ బొల్లం అజయ్ గొరిగే రవి, మండల ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్ నీలం యువరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండీ భానుమియా తోటకూరి రమేష్, గాదె మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందచేత

బచ్చన్నపేట, జూలై 8 ప్రభాతవార్త : మండలంలో కట్కూరు గ్రామంలోని చవాన్ శరదా అనారోగ్యంతో బాధపడుతున్న తరుణంలో రూ.22వేల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పుట్ట నరసింహులు, కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, గ్రామశాఖ ఉపాధ్యక్షులు కుంట్ల కమలాకర్, గ్రామ ప్రధాన కార్యదర్శి గుడుగుల సతీష్, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ గడిపె సిద్ధి నరసయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తుప్పర్తి కొమురయ్య, బొట్టు నరహరి, గంజి గోపాలు, ఏనుల ఐలయ్య, తుపృది ఐలయ్య, చవాన్ రమేష్, పాల్గొన్నారు. పోచన్నపేట గ్రామంలోని మేకల శాంతమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న తరుణంలో సీఎం రిలీఫ్ ఫండ్



నుండి రూ.60వేల విలువైన చెక్కును గ్రామశాఖ అధ్యక్షుడు ఆకిరెడ్డి శ్రీధర్ ఆధ్వర్యంలో బాధితురాలు కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందన్నారు.

జనగామ వార్త

## ఉత్కృష్ట సేవాపథకానికి ఎంపికైన డీసీపీ

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : 2025 సంవత్సరానికి గాను ఉత్కృష్ట సేవాపథకానికి జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్ ఎంపికయ్యారు. ఉత్కృష్ట సేవాపథకం, సాధారణంగా పోలీసు, హోంగార్డు శాఖలలో ఉత్తమ సేవలందించిన అధికారులకు, సిబ్బందికి లభిస్తుంది. ఇది కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ద్వారా మంజూరు చేయబడుతుంది. ఈ పథకం కింద, అధికారులు, సిబ్బంది చేసిన విశిష్ట సేవలను గుర్తించి వారికి పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేస్తారు. ముఖ్యంగా, ఉత్కృష్ట సేవాపథకం శాంతి భద్రతల పరిరక్షణలో, విపత్తు సమయాల్లో, ప్రజలకు సేవ చేయడంలో అసాధారణమైన ప్రతిభ కనబరిచిన వారికి లభిస్తుంది. కాగా, ఈ ఉత్కృష్ట సేవాపథకానికి ఎంపికైన జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్ కు ఏఎస్‌పీ పండరి చేతన్ నితిన్, సీఐ పి.దామోదర్‌రెడ్డి, ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది తదితరులు శుభాకాంక్షలు తెలియచేశారు.



## బతుకమ్మకుంట అభివృద్ధిని వేగవంతంగా చేపట్టాలి



జనగామ టౌన్, జూలై 8 ప్రభాతవార్త : బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ పట్టణంలోని బతుకమ్మ కుంటను సందర్శించి చేపడుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ అధికారులతో పర్యవేక్షించారు. బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను పరిశీలిస్తూ వేగవంతంగా చేపట్టాలని, స్ట్రీట్ లైట్స్ మరమ్మత్తులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మున్సిపల్ అధికారులు పర్యవేక్షిస్తూ పనులను పూర్తి చేయించాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఏఈ మహిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## తలనీలాల ఆదాయం రూ.2.35లక్షలు

బచ్చన్నపేట, జూలై 8 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రములోని ప్రముఖ శైవక్షేత్రాలలో ఒక్కటైనా శ్రీ సిద్దేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం రోజున తలనీలాలు పోగుచేసుకునేందుకు వేలం నిర్వహించగా రూ. 2,35,500 కొడ్వటూరు గ్రామానికిచెందిన నడిగోటు చిరంజీవి గత సంవత్సరం కన్నా 3500ఎక్కువగా హెచ్చుపాటపాడి వేలంను దక్కించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వంశి, పర్యవేక్షకులు వెంకటలక్ష్మీ, చైర్మన్, ధర్మకర్తలు అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లాను పరామర్శించిన నాయకులు



రఘునాథపల్లి, జూలై 8 ప్రభాతవార్త : ఇటీవల శస్త్రచికిత్స అనంతరం హైదరాబాద్‌లోని మొయినాబాద్‌లో ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని త్వరగా కోలుకోవాలని రఘునాథపల్లి బీఆర్ఎస్ పార్టీనాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిట్టె వీరస్వామియాదవ్, పాక్స్ డైరెక్టర్ బాల్నె రాజయ్య, బండమీది వెంకన్న, శాగ రాజు, నక్క సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల గుండెల్లో చిరస్మరణీయుడు వైఎస్ఆర్

## -పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్



నర్సంపేట, జులై 8, ప్రభాతవార్త

నిరుపేద గుండెల్లో చిరస్మరణీయుడు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన చిరస్థాయిగా పేద ప్రజల గుండెల్లో వైయస్సార్ నిలిచారని నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ అన్నారు. మంగళవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి పురస్కరించుకొని నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాదయాత్ర చేసి రాష్ట్ర ప్రజల సమస్యలను తెలుసుకొని ప్రజా సంక్షేమమే నిదానంగా ప్రభుత్వం నడవాలని ఎన్నో పథకాలు, ఆరోగ్యశ్రీ, 108,104, ఫీజు రియింబర్స్ మెంట్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇల్లు, పావలా వడ్డీకే రుణాలు, వడ్డీలేని రుణాలు, జలయజ్ఞంతో, సహా ఎన్నో గొప్ప పథకాలను తీసుకువచ్చి పథకాల అమల్లో దేశానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు. తన పాదయాత్రతో 2004, 2009 వరుసగా రెండు సార్లు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన గొప్ప నేత దిగంవత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, ములకల సాంబయ్య, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో...:** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్‌ను కట్ చేసి పలువురికి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిరుపేదలకు అండగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగె నర్సింగరావు, నాయకులు, బూరుగు రవీందర్, చుక్క రమేష్, కామ శోభన్‌బాబు, జంగిలి నరేష్, కొలిపాక బిక్షపతి, రాజు, రమేష్, కొలుగూరి సుమన్ తదితరులు పాల్గొన్నారు.




## గురజాల గ్రామంలో పంటలను సందర్శించిన వ్యవసాయ అధికారులు

నర్సంపేట, జులై 8, ప్రభాతవార్త



గురజాల గ్రామంలో వ్యవసాయ శాఖ వారిచే పంటల సందర్శన మరియు డ్రోన్ యూరియా పిచికారి ప్రదర్శన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ శాస్త్రవేత్తలు విజయభాస్కర్, నాగభూషణం, ఆర్ విశ్వతేజ మరియు నర్సంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు కే దామోదర్ రెడ్డి పాల్గొన్నారు. మొదటగా డ్రాగన్ ఫ్రూట్ సాగుచేసిన రైతు పంట క్షేత్రాన్ని సందర్శించి తదుపరి అధిక సాంద్రత పత్తి సాగు చేసిన రైతు యొక్క పంటను సందర్శించారు. తదుపరి మెట్ట వరిసాగు గురజాల గ్రామంలో 200 ఎకరాలు సాగు చేయడం జరిగింది. దీనిని డ్రోన్ స్ప్రేతో నానో యూరియా పిచికారి చేసి రైతులకి ప్రదర్శన నిర్వహించారు. ఎక్కువ మోతాదులో యూరియా అధికంగా వాడి పంటలకి చీడపీడలు ఎక్కువగా ఆశీస్తాయి మరియు వాతావరణము గాలి కలుష్యం అవుతుందని ఇది లేకుండా నానో యూరియా ఆఫ్ లీటర్ 220 రూపాయల చొప్పున కొనుగోలు చేసి ఒక ఎకరానికి పిచికారి చేసుకుంటే చాలా బాగా ఉపయోగపడుతుందని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి టి కృష్ణ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి మెండు అశోక్, 150మంది రైతులు పాల్గొన్నారు.

## సిఐటియులో చేరిన అంగన్వాడీలు

నర్సంపేట, జులై 8, ప్రభాతవార్త



నర్సంపేట ప్రాజెక్టు పరిధిలో నల్లబెల్లి మండలంలోని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు మంగళవారం సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి సమక్షంలో సిఐటియులో చేరారు. ఈ సందర్భంగా కాసు మాధవి మాట్లాడుతూ కార్మికుల మెడపై కత్తిలా వేలాడుతున్న లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కార్మిక వర్గం ఉద్యమిస్తున్న తరుణంలో అంగన్వాడీలు సిఐటియులో చేరడం అభినందనీయమని, పోరాడే శక్తిని పెంచుతుందని, ఉద్యమాలకు ఊతమిస్తుందని తెలిపారు. అంగన్వాడీల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసి విజయాలు సాధించింది సిఐటియు మాత్రమేనని ఆమె తెలిపారు. రానున్న కాలంలో మరిన్ని విజయాలు సిఐటియు ఆధ్వర్యంలో సాధించడానికి ఈ చేరికలు మరింత బలాన్ని చేకూరుస్తాయని, ఉద్యమశక్తిని పెంచుతాయని చేరిన అంగన్వాడీలు అభినందించారు. బుధవారం జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అంగన్వాడీలు పెద్ద సంఖ్యలో భాగస్వాములై విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం ప్రాజెక్టు ఆఫీసులో సమ్మె నోటీసు అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్ పాల్గొన్నారు. సిఐటియులో చేరిన అంగన్వాడీ నాయకులు జాటోతు సుజాత, పిన్నింటి రజిత, ఉదయ, జమున, భాగ్యమ్మ, సుమలత, కల్పన, శీలాభాయి, ఎండి అస్మత్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట పట్టణ రజక సంఘం నూతన కమిటీ ఎన్నిక

నర్సంపేట, జులై 8, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ రజక కమిటీ హాల్లో మంగళవారం నర్సంపేట పట్టణ రజక సంఘం నూతన అధ్యక్ష మరియు కార్యవర్గ సభ్యుల ఎన్నిక జరిగింది. నర్సంపేట మాజీ డివిజన్ అధ్యక్షులు రాయరాకుల సారంగపాణి ఆధ్వర్యంలో పట్టణ మాజీ అధ్యక్షులు ఐలోని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ ఎన్నికలలో కొల్లూరి లక్ష్మీనారాయణ పట్టణ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే పట్టణ రజక సంఘ ప్రధాన కార్యదర్శిగా తడిగొప్పుల రమేష్, కోశాధికారిగా కొల్లూరి రాము, ఉపాధ్యక్షులుగా నెల్లుట్ల సాంబయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఇట్టి ఎన్నికలలో పట్టణ రజక సంఘ నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, పట్టణ ఉడ్డి పెద్దమనుషులు కొల్లూరి భాస్కర్, రాయరాకుల శ్రీనివాస్, ఉప్పుల పరమేష్, గుడికందుల సదానందం, డబ్బాల సంఘ అధ్యక్షులు గుడికందుల రాజు, యూత్ అధ్యక్షులు నెల్లుట్ల శివకుమార్, పట్టణ రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల పరామర్శ


చెన్నారావుపేట, జులై 8, ప్రభాతవార్త

చెన్నారావుపేట గ్రామ శివారు నెంబర్‌వన్ కాలనీలో బాధిత కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. కాలనీకి చెందిన కొమ్మాలు సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ యువ నాయకులు కంది క్రిష్ణ చైతన్య మంగళవారం కాలనీకి విచ్చేసి మృతదేహంపై పూలమాల వేసి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. గ్రామ పెద్ద బర్ల దేవదాసు, పిఎసిఎస్ డైరెక్టర్ జంగిలి రాజు, ఫ్రెండ్స్ యువజన సంఘం అధ్యక్షులు సింగిరెడ్డి అనిల్, ముఖ్య నాయకులు నర్మెట సాంబయ్య, ఆకులపల్లి సుదర్శన్, జంగిల్లి రమేష్, బారేపాక నవీన్, మట్టవాడ మస్తాన్, జంగిలి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ క్యాన్సర్ వైద్యశాలను ఏర్పాటు చేయాలి

నల్లబెల్లి, జులై 8, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో క్యాన్సర్ మహమ్మారి బాధితుల వైద్యం కోసం క్యాన్సర్ వైద్యశాలను ఏర్పాటు చేయాలని కోరుతూ నల్లబెల్లి మండల కేంద్రంలోని స్థానిక పోస్టాఫీస్ ద్వారా రాష్ట్ర డైరెక్టర్ కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ కోటి హైదరాబాద్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞాపన పత్రాన్ని పంపించినట్లు తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయయ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పరంగ ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా కొన్ని క్యాన్సర్ వ్యాదులకే ప్రభుత్వ చికిత్స అందుతుందని దీంతో క్యాన్సర్ మహమ్మారి భారిన పడిన చాలా మంది అభాగ్యులు ఖరీదైన వైద్యం చేయించుకోలేక దుర్భర జీవితాన్ని అనుభవిస్తూ మృతిచెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీని కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో అన్ని రకాల క్యాన్సర్‌లకు చికిత్స చేసే విధంగా క్యాన్సర్ ఉచిత వైద్యశాలను ఏర్పాటు చేయడంతో పాటు ఉచితంగా మందుల పంపిణి కార్యక్రమం, శస్త్ర చికిత్సలు నిర్వహించాలని ఆయన కోరారు. అదేవిధంగా వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదకు సైతం ఈ విజ్ఞాపన పత్రాన్ని రిజిస్టర్ పోస్టు ద్వారా పంపించడం జరిగిందన్నారు. ప్రతి క్యాన్సర్ వ్యాదికి ఎలాంటి ఆంక్షలు నిబంధనలు లేకుండా బాధితులకు ఒక్క రూపాయి ఖర్చు కాకుండా సంపూర్ణ చికిత్సతో పాటు శస్త్ర చికిత్స చేసే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన కోరారు. దార రవికుమార్, సబ్‌పోస్టుమాస్టర్ అనిల్, సిబ్బంది, రూప్‌సాగర్, స్థానికులు, లక్ష్మీ, సరోజన, రాజయ్య సాంబయ్య పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట, జులై 8, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నరపరాజు రామచంద్ర రావుని హైదరాబాద్‌లో వారి స్వగృహంలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణాప్రతాప్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారితో మాట్లాడుతూ త్వరలో నర్సంపేట పర్యటనకు విచ్చేయ్యవలసిందిగా కోరగా దానికి అనుకూలంగా స్పందించారు.

# ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే అందించాలి

## ఇంచార్జ్ డిఎంఅండ్ హెచ్ ఓ శ్రీదేవి

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం నందు మూడు ఆర్ఎంపి, పిఎంపి చికిత్స కేంద్రాలను ఇంచార్జ్ శ్రీదేవి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. విధిగా ప్రథమ చికిత్స కేంద్రము అని బోర్డు పెట్టాలని తెలిపారు. రోగ నిర్ధారణ చేసి మందులు ఇచ్చుట లేదా ఇంజక్షన్లు చేయుట,ఎటువంటి వైద్య మందుల చిట్టిని వాడకూడదన్నారు. సెలైన్ బాటిల్స్ ఎక్కించడము చేయకూడదన్నారు. రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు, చేయరాదని తెలిపారు. అధిక మోతాదు మందులు వాడడం, రక్త పరీక్షలు చేయడం, అబార్షన్లు చేయడం,కాన్పులు నిర్వహించడం లాంటివి చేయరాదని హెచ్చరించినారు. కేవలము ప్రథమ చికిత్స మాత్రమే అందించి అర్హతగల ఆసుపత్రులకు పంపించవలెనని సూచించారు. గతంలో కూడా వీరికి నోటీసులు ఇవ్వనైనదని, నిబంధనలను అతిక్రమించి చికిత్స చేసిన వారిపై ప్రభుత్వ ఆదేశానుసారం కఠిన చర్యలు తీసుకొనబడ తాయని హెచ్చరించారు. వారి పక్కనున్నటువంటి మెడికల్ షాపులను సందర్శించి ఆర్.ఎం.పి ల యొక్క ప్రిస్క్రిప్షన్ నందు మందులు అమ్మరాదని హెచ్చరించారు. లేనియెడల మెడికల్ షాపులు సీజ్ చేయాల్సి వస్తుందని సూచించారు. ఈ కార్యక్రమములో పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిణి, డెమో శ్రీదేవి, భూపాలపల్లి హెచ్ వి, ఏఎన్ఎం పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# జిల్లా సంక్షేమాధికారిపై మంత్రికి పిర్యాదు

భూపాలపల్లి, జూలై08, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా సంక్షేమాధికారి మల్లేశ్వరిపై తెలంగాణ రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయకు భూపాలపల్లి పట్టణంకు చెందిన సామాజిక కార్యకర్త ఎం సంతోష్ మంగళవారం పిర్యాదు చేశారు. జిల్లా సంక్షేమాధికారి మల్లేశ్వరి తనిఖీల పేరుతో అంగన్‌వాడీ సెంటర్‌ల నుండి రూ. 2 వేల చొప్పున వసూలు చేయటం జరుగుతుందని, కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న డ్రైవర్ రమేష్, భూపాలపల్లి ప్రాజెక్టులో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ విజ్ఞాన్‌లు సెటిల్‌మెంట్ చేస్తూ అంగన్‌వాడీ కేంద్రాల నుండి డబ్బులను అక్రమంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంలో సమగ్ర విచారణకు ఆదేశించి తగు చర్యలు తీసుకోవాలని ఆ పిర్యాదులో పేర్కొన్నారు.

# నిబంధనలకు అనుగుణంగా వేగంగా పనులు చేపట్టాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

## నిర్మాణంలో ఉన్న బీసీ వసతి గృహాలను సందర్శించిన కలెక్టర్

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



భూపాలపల్లి సుభాష్ కాలనీలో నిర్మాణంలో ఉన్న బీసీ బాలురు, బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వసతి గృహ నిర్మాణ పనుల పురోగతిని పంచాయతి రాజ్ ఈఈని అడిగి తెలుసుకున్నారు.నిర్మాణంలో ఆలస్యానికి కారణాలు ఏమిటని కలెక్టర్ ప్రశ్నించగా మొత్తం 8 గదుల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. కలెక్టర్ గదులను ప్రత్యక్షంగా పరిశీలించి, పనుల నాణ్యత, వేగంపై పలు సూచనలు చేశారు. నిబంధనలకు అనుగుణంగా, వేగంగా పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ ను సద్వినియోగం చేసుకోవాలి

## డిపిఎం గోవింద్ చౌహాన్

చిట్యాల, జూలై 8 ప్రభాతవార్త:



వయోజనులు, డ్రాప్స్ ఔట్స్ విద్యార్థులు తమ చదువుల ను కొనసాగించడానికి ప్రభుత్వం కల్పించిన ఓపెన్ స్కూల్ ను విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపిఎం గోవింద్ చౌహాన్, ఎంఈఓ పోడెపాక రఘుపతిలు కోరారు. ఈ మేరకు మండల కేంద్రంలోని హైస్కూల్లో ఓపెన్ స్కూల్ ప్రాస్పెక్ట స్ ను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు మధ్యలో బడి మానివేసిన డ్రాప్ అవుట్స్ విద్యార్థులను గుర్తించి ఓపెన్ స్కూల్లో చేర్పించాలని తెలిపారు. వయోజనులకు , ఇంటర్ స్థాయి విద్యను పూర్తి చేసేందుకు ఓపెన్ స్కూల్ సదా అవకాశమని పేర్కొన్నారు. గృహిణిలు సైతం ఓపెన్ స్కూల్ విధానం ద్వారా ఉన్నత చదువులు చదివేందుకు ప్రాథమికంగా అవకాశం ఉంటుందని చెప్పారు. రెగ్యులర్ విద్యతో పాటు ఓపెన్ స్కూల్ చదువులకు సమాన అవకాశాలు ఉంటాయని గుర్తు చేశారు. ఓపెన్ స్కూల్ ను సద్వినియోగం చేసుకొని విద్యావేత్తలుగా గుర్తింపు పొందవచ్చునని పేర్కొన్నారు. ఇందుకోసం ఉపాధ్యాయులతో పాటు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థి సంఘాలు ఓపెన్ స్కూల్ పై అవగాహన కల్పించి, అడ్మిషన్లు పొందే విధంగా చూడాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఊర్మిళాదేవి, ఝాన్సీ రాణి, ఏపిఎం మంజుల, మండల సమాఖ్య ప్రతినిధులు ఉమా, స్వప్న, నిర్మల, సీసీలు, వివో ఏలు, వివిధ గ్రామాల మహిళా అధ్యక్షులు, ఉపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి, బుర్ర సదయ్య, బొమ్మ రాజమోళి, సి ఆర్ పి లు ఏ రాజు, తిరుపతి, డి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ

భూపాలపల్లి, జూలై 08, ప్రభాతవార్త



ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి జయశంకర్ విగ్రహం వరకు రేపటి అనగా 9 7 2025న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెకు సంఘీభావంగా ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఇప్పుడు ఉన్నటువంటి కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 50 కోట్ల మంది కార్మికుల హక్కులను కాలరాచే నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడానికి వేగవంతం చేస్తున్న తరుణంలో వాటి రద్దును డిమాండ్ చేస్తూ జరిగే సమ్మెలో ఉపాధ్యాయ ఉద్యోగుల కార్మికుల కర్షకుల ఐక్యతగా మద్దతు తెలపడం జరుగుతుంది. ముఖ్యంగా బ్రిటిష్ వారి హాయంలో పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ 1926 చట్టం, కనీస వేతనాల చట్టం 1947, సామాజిక భద్రతా చట్టము వగైరా చట్టాలను రద్దు చేయడానికి, ఇదే సమయంలో ఆదాని అంబానీ లాంటి పెట్టుబడుదారులకు మద్దతుగా ఈ ప్రభుత్వము కంకణం కట్టుకుంది. ఇలాంటి తరుణంలో 50 కోట్ల మంది కార్మికుల జీవితాలు ప్రమాదంలోకి నెట్టబడుతున్నాయి కాబట్టి ఈ నాలుగు లేబర్ కోళ్లలో పొందపరచిన చట్టాలను మరియు హక్కులను కాపాడుకోవాలంటే పోరాటాలు తప్ప వేరే మార్గం లేదు. ఇంకా దేశంలో ఎమర్జెన్సీని తలపించే అనేక రకాల అప్రజా స్వామిక విధానాలను కొనసాగిస్తూ మొత్తం పబ్లిక్ రంగాన్ని లేకుండా చేసి ప్రైవేటీకరణ చేసే దిశలో ఈరోజు కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకుంది. కాబట్టే దేశవ్యాప్తంగా ఒక కార్మిక సంఘాలే కాకుండా కార్మికులు కర్షకులు ఉద్యోగులు ఉపాధ్యాయులు తోపాటు సంఘటిత అసంఘటిత రంగంలో పనిచేస్తున్నటువంటి అందరు కూడా ఒక్కతాటిపైకి వచ్చి ఈ నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేసేంతవరకు పోరాడాలని పిలుపునిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ భాగస్వామ్య సంఘాలైన టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సేవా నాయక్, డి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ అశోక్, యు టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె కుమారస్వామి, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య, డి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ తిరుపతి, ఏఐఎఫ్యూ జిల్లా బాధ్యులు చంద్రగిరి శంకర్, ఎం ఈ ఎఫ్ జాతీయ నాయకులు మొలుగూరి మొగిలయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా బాధ్యులు పి కిరణ్, తో పాటు మీరన్న, మల్లికార్జున్, ప్రభాకర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ హైస్కూల్లో వనమహోత్సవం

చిట్యాల, జూలై 8 ప్రభాతవార్త ;



మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో ఆధ్వర్యంలో మంగళవారం మన మహోత్స వ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఆవరణలో, రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటి నీళ్లు పోశారు. ప్రతి వ్యక్తి విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పాఠశాల డైరెక్టర్ మహమ్మద్ రాజ్ మహమ్మద్ పిలుపునిచ్చారు. ప్రతి వ్యక్తి మొక్కలు నాటి సంరక్షి ంచాలని విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళ శక్తి సంబరాలు

టేకుమట్ల జులై 08 ప్రభాతవార్త:



టేకుమట్ల మండల కేంద్రంలోని ధనలక్ష్మి ్మ మండల సమైక్య ఆధ్వర్యంలో మండల సమైక్య అధ్యక్షురాలు గువ్వాడి రజిత అధ్యక్షతన మంగళవారం ఇందిరా మహిళా శక్తి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఐబి డీపీఎం గోవింద్ చౌహాన్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ. స్వయం సహాయక సంఘాలు సాయం అభివృద్ధితో స్కూల్ యూనిఫామ్, టైలరింగ్ ద్వారా మహిళలకు ఉపాధి కల్పించడం జరిగిందని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో చైర్మన్ గా నియమించి పాఠశాలలో ఉన్న మరమతులను వివో అధ్యక్షురాలకు ఇచ్చి వారిని ఆర్థికంగా చేయూతన అందించడం జరిగింది. మండల సమైక్య ఆధ్వర్యంలో బస్సు కొనుగోలు, ఇందిరా మహిళా క్యాంటీన్ ఏర్పాటు చేసి మహిళలకు ఆర్థిక ఎదుగుదలకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం శ్రీనివాస్, సి సి లు గుర్రపు రాజేందర్, మంజుల, ఎం ఎస్ ఏ, కంప్యూటర్ ఆపరేటర్ బి స్వాతి మండల సమైక్య కార్యదర్శి బోయిని శ్రీజ, కోశాధికారి రాణి, వివిధ గ్రామాల వివో అధ్యక్షురాలు, వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు పతకం సాధించిన బోయిని ప్రతిభ

టేకుమట్ల జులై 08 ప్రభాతవార్త:

టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన బోయిని ప్రతిభ సోమవారం గవర్నర్ జిష్టు దేవా వర్మ చేతుల మీదుగా బంగారు పతకం సాధించడం జరిగింది. బోయిని రమేష్, శోభ దంపతుల ప్రథమ పత్రిక బోయిని ప్రతిభ 2021 సంవత్సరం ఎం ఎస్ సి బాటని విభాగంలో బంగారు పతకం సాధించి తన యొక్క సత్తా చాటారు. ఈ సందర్భంగా బోయిని ప్రతిభ మాట్లాడుతూ సోమవారం జరిగిన కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో గవర్నర్ చేతుల మీదుగా ఈ బంగారు పతకం అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మహిళలు విద్యావంతులై తమ సత్తా చాటుకోవాలన్నారు. ప్రతిభ సాధించిన విజయానికి తల్లిదండ్రులు, భర్త శ్రీధర్, గ్రామస్తులు ఆనంద వ్యక్తం చేశారు.



# ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

## -ట్రైకార్ చైర్మన్ బెల్లయ్యనాయక్



మహబూబాబాద్ టౌన్,జూలై8,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ ముఖ్య అతిధిగా పాల్గొని రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు రాష్ట్రంలో పాదయాత్ర చేపట్టి ప్రజల సమస్యలను తెలుసుకొని ప్రజాసంక్షేమమే నినాదంగా ప్రభుత్వం నడువాలని తలచి ఆరోగ్యశ్రీ, 108, 104, ఫీజు రియంబర్స్‌మెంట్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు, పావలా వడ్డీ రుణాలు, జలయజ్ఞం ఇలా ఎన్నో గొప్ప సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచారని కొనియాడారు. సత్యమనోరమ, జెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ముంజాల రాజేందర్‌గౌడ్, చెన్న సీతారాములు, లింగాల వీరభద్రంగౌడ్, శంకర్‌నాయక్, వెంకటస్వామి, యాకుబ్‌పాషా, గఫూర్, యుగంధర్‌రెడ్డి, రాము, సురేందర్ నాయకులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## గిరిజన రైతుల పొలాలకు వరద నీటిని మళ్లించిన రైతులు



గార్ల,జూలై8,ప్రభాతవార్త: మండలంలోని చిన్నబంజర గ్రామపంచాయతీ పరిధిలోని గిరిజన తండా అయిన కట్టుకుంట తండా గ్రామానికి చెందిన గిరిజన రైతులకు కొత్తపోచారం గ్రామానికి చెందిన అగ్రవర్ణ కులాలకు చెందిన రైతులు కొన్నిసంవత్సరాలుగా పోచారం పెద్దచెరువు, లింగకుంట అలుగుల ద్వారా వచ్చే వరద నీటిని గిరిజన రైతుల పొలాల వైపు మళ్లించి గిరిజన రైతుల పంటలు నష్టపోయేలా దౌర్జన్యానికి పాల్పడుతున్నారని రైతులు ఆరోపించారు. గత రెండు సంవత్సరాల నుండి సంబందిత శాఖల అధికారులకు సమస్యను విన్నవించగా వారు క్షేత్ర పరిశీలన చేసి గతంలో లాగానే వరద నీరు పోవాలని సూచించారు. వారి మాటలను సైతం లెక్కచేయకుండా అగ్రవర్ణ కులాలకు చెందిన రైతులు మళ్లీ వరద నీటిని గిరిజనుల పొలాలకు మళ్లీస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా తమ పంటపొలాలను నష్టపోతున్నామని తమకు న్యాయం చేయాలంటూ నష్టపోతున్న రైతులు రామోజి, రాందాస్, శంకర్, మోతిలాల్, ఈర, రాంసింగ్, వీరన్న, దేసు, బాసు, రవిలు అధికారులను వేడుకున్నారు.

## టీబీ వ్యాదిని తరిమికొట్టాలి

### -డాక్టర్ ప్రవీణ్

చిన్నగూడూరు,జూలై8,ప్రభాతవార్త: మండలంలో టీబీ వ్యాదిని తరిమికొట్టాలని ఉగ్గంపల్లి ప్రాథమిక ఆరోగ్య అధికారి డాక్టర్ ప్రవీణ్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీబీ ముక్త్ భారత్ అభియాన్ గురించి మండలస్థాయి అధికారులతో చర్చించారు. టీబీ అనుమానిత కేసులను గుర్తించడంలో ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. 60సంవత్సరాల పైబడిన వారు దీర్ఘకాలిక వ్యాదులున్న వారు బిఎంఐ 18కంటే తక్కువ ఉన్నవారు, టీబీ కాంటాక్ట్ ఉన్న వారు అందరూ ఎక్స్‌రే చేయించుకొని టీబీ నిర్ధారణ చేయించుకోవాల్సి ఉంటుందన్నారు. నిక్షయ్ పోషణ కింద టీబీ పెషంట్‌లకు ఇచ్చే ఫుడ్, బిస్కెట్‌లకు అవసరమైన ఖర్చును ఎవరైనా దాతలు ఉంటే స్వచ్ఛందంగా ముందుకు రావాలని మండల అధికారులను కోరారు. వైద్య సిబ్బంది నుండి నలుగురు టీబీ పెషంట్స్‌కి ఇచ్చే ఫుడ్, బిస్కెట్ కోసం డొనెట్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపివో రజని, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీలత, సిహెచ్‌వో వలిఉద్దిన్, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## మేఘ్యతండాలో ఘనంగా సీత్లపండుగ

చిన్నగూడూరు,జూలై8,ప్రభాతవార్త:



మండలంలోని మేఘ్యతండాలో సీత్లపండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్‌సేన అధ్యక్షులు బాదావత్ సురేష్ మాట్లాడుతూ అషాడమాసం జూలై మాసంలో మంగళవారం రోజున సీత్లపండుగను భక్తిశ్రద్ధలతో తండా నాయకుని ఆధ్వర్యంలో లంబాడి మహిళలు నైవేద్యం చేసుకొని సమూహంగా భక్తి పాటలు పాడుకుంటూ తండా ప్రజలు ప్రతిష్టించుకున్న ఏడుగురు దేవతలను ప్రతిష్టించి భక్తి శ్రద్ధలతో పూజలు చేసి పంటలు సమృద్ధిగా పండాలని మొక్కులు చెల్లించుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాదావత్ రెడ్డి, చిరంజీవి, శంకర్, వీరన్న, వెంకన్న, సుక్య, మంగ్య, బాలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు 9 వతేది సమ్మెకు దూరంగా ఉండాలి

### జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి



భూపాలపల్లి, జూలై 08, ప్రభాతవార్త జులై 09 న తలపెట్టిన ఒక్కరోజు సమ్మెకు కార్మికులు దూరంగా ఉండాలని, భూపాలపల్లి ఏరియా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి తెలియజేశారు. భూపాలపల్లి ఏరియా లోని కేటీకే5వ గని ఆవరణలో జరిగిన సమావేశంలో జిఎం కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ, కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో జూలై 9 వ తేదీన ఒక్క రోజు సమ్మె పిలుపు ఇవ్వడం జరిగిందని, కానీ ఈ సమ్మెలో ఉన్నఅత్యధిక డిమాండ్లు సింగరేణి యాజమాన్యం తీర్చగలిగేవి కావని ఆయన తెలియజేశారు. సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని అటువంటప్పుడు సింగరేణి కార్మికులు దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన అవసరం లేదని ఆయన అన్నారు. ఫ్రీ ఏసీ గాని, కారుణ్య నియామకాలు గాని కార్పొరేటు వైద్యం గానీ చర్చల ద్వారా సాధించాము. వివిధ కారణాల వల్ల ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తిలో మట్టి తొలగింపులో కొంత వెనుకబడి ఉన్నామని ఆయన తెలిపారు. జూలై రాబోయే ఆగస్టు నెలలో వర్షాల ప్రభావం వల్ల ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలుగుతుందనే విషయం కార్మికులకు తెలిసిందేనని లక్ష్యసాధనకు ప్రతిరోజు సాధించే ఉత్పత్తి ఎంతో తోడ్పాటును అందిస్తుందని, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరగడానికి నిర్దేశించిన ఉత్పత్తి సాధిస్తూ కంపెనీకి సహకరించాలని అవసరం ఉందన్నారు. కార్మికులు ఒక్కరోజు సమ్మె చేస్తే ఒక్క కోటి ఎనభై నాలుగు లక్షల రుపాయలు భూపాలపల్లి ఉద్యోగులు జీతం రూపంలో నష్ట పోతారని, భూపాలపల్లి ఏరియాకి 5,90,54,120 ఉత్పత్తికి నష్టం వస్తుందని ఆయన తెలిపారు. అందువలన తలపెట్టిన ఒక్కరోజు సమ్మెను సింగరేణి కార్మికులు దూరంగా ఉండాలని ఆయన కోరారు. ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి , కేటీకే 5 గని మేనేజర్ అనుగ్రహ్ నారాయణ్, సేఫ్టీ ఆఫీసర్ ఆర్.చంద్రశేకర్, వెల్ఫేర్ ఆఫీసర్ సందీప్ కుమార్, ఇతర గని అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు .

## కాంగ్రెస్ హఠావో.. బంజారా బచావో

### -సేవాలాల్ సేన అధ్యక్షులు సంజీవ్‌నాయక్



బయ్యారం,జూలై8,ప్రభాతవార్త: కాంగ్రెస్‌ను గద్దె దింపుతేనే బంజారాల బతుకులు మారుతాయని సేవాలాల్‌సేన వ్యవస్థాపక అధ్యక్షులు సంజీవ్‌నాయక్ అన్నారు. మంత్రివర్గంలో లంబాడలకు స్థానం కల్పించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ మంగళవారం రేవంత్ హఠావో.. బంజారా బచావో అనే నినాదాన్ని ఇచ్చి మాట్లాడారు. బంజారా ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీలకు ఏ మాత్రం పౌరుషం ఉన్నా వెంటనే రాజీనామ చేయాలని డిమాండ్ చేశారు. లంబాడాలకు మంత్రివర్గంలో స్థానం కల్పించకుండా సామాజిక న్యాయం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. లంబాడాలను కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని, ఏకపక్షంగా జంబారాలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బంజారాలకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. గోర్ బోలిని 5వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. 60నియోజకవర్గాల్లో ఓట్ల ద్వారా గెలుపు ఓటములు ప్రభావితం చేయగల బంజారాలకు కనీసం ఒక్క మంత్రి పదవి కూడా లేకపోవడం దారుణమన్నారు. జీవో నెంబర్ 3స్థానంలో మరో జీవో తెచ్చి గిరిజన ఉద్యోగులకు, నిరుద్యోగులకు న్యాయం చేయాలని సంజీవ్‌నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బిజేపి జిల్లా అధ్యక్షుని జన్మదిన వేడుకలు

బయ్యారం,జూలై8,ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు మంగళవారం బయ్యారంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ కార్యాలయంలో కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ వేడుకలో పాల్గొన్న మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ మోడీ పాలనలో దేశం సుభిక్షంగా ఉందని, ఇల్లందు నియోజకవర్గంలోని బిజెపి పార్టీని గడపగడపకు తీసుకెళ్లేందుకు జిల్లా అధ్యక్షుని ఆదశాలతో ముందుకు వెళ్తామన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్, అడపు జై, నద్దునూరి మంగమ్మ, మోకాళ్ల విశ్వేశ్వరరావు, వన్నం రామారావు, రాంబాబు, కనకయ్య, విశ్వనాథం, కాంత్రి, విజయ, శ్రీనివాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జవాన్‌కు ఘన సన్మానం



చిన్నగూడూరు,జూలై8,ప్రభాతవార్త: మండలంలోని మంగోలిగూడెం గ్రామానికి చెందిన వీర జవాన్ పిట్టల వీరన్న జాతీయ స్థాయిలో యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్‌కు ఎంపికై దేశం కోసం సేవలందించడం గర్వకారణమని అతని సేవలను గుర్తిస్తూ మంగళవారం జయ్యారం ప్రభుత్వ పాఠశాలలో ప్రజలు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. చిన్ననాటి నుండి పాఠశాలలో చదువుకొని ఇంతటి స్థాయికి ఎదగడం పాఠశాలకే గర్వకారణం అన్నారు. తెలంగాణ ఆయిల్ ఫార్మ్ అడ్వైజరి కమిటీ సభ్యులు వల్లూరి కృష్ణారెడ్డి పాల్గొని జవాన్ సేవలను ప్రశంసించారు. అతన్ని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉషశ్రీ, ఉపాద్యాయ బృందం, గ్రామస్థులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

**మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్**

*నరసింహుల పేట... జులై 8... ప్రభాత వార్త...*

కార్యకర్తలే పార్టీకి బలం బలగం అని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి బలం బలగం అని కార్యకర్తలు కలిసి ఉంటే రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలో టిఆర్ఎస్ పార్టీ గెలుపును ఎవరు ఆపలేరని దీనికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు తాను 45 సంవత్సరాలు ప్రజలకు సేవ చేసుకుంటూ



డోర్నకల్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నియోజకవర్గం అభివృద్ధికి అనేక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశానని తాను 45 సంవత్సరాలు ఏ కార్యకర్తలను కూడా ఒక్క రూపాయి తీసుకోలేదని తాను రూపాయి తీసుకున్నాను నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని ఆయన అన్నారు తాను అభివృద్ధి చేసి నియోజకవర్గ ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉండి కార్యకర్తల కష్టసుఖాలను పాలుపంచుకున్నప్పటికీ గత ఎన్నికల్లో సొంత పార్టీలో ఉండి తన గెలుపుకు సహకరించకుండా ఎంతోమంది కార్యకర్తలు తనను మోసం చేశారన్నారు ఇప్పటికైనా రాబోయే ఎన్నికల్లో ఎలాంటి వర్గాలకు తగునీయకుండా కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదని కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కోసం టిఆర్ఎస్ కార్యకర్తలు పోరాటం చేస్తూ ఇంటింటా వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదో అని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో నిలిచిన అభ్యర్థులు నిలదీయాలని ప్రజలకు వివరించాలని ఆయన తెలిపారు.

## గృహ లబ్ధిదారులకు ఇబ్బంది తలెత్తకుండా ఇసుకను అందించాలి

**డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్**

*నర్సింహులపేట.. జూలై 8 ప్రభాతవార్త...*



మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇసుకను అందించాలని అధికారులకు కార్యకర్తలకు డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అధికారులకు కార్యకర్తలకు సూచించారు. మంగళవారం మండలంలోని పడమటి గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి మండలంలోని ప్రభుత్వం మంజూరు చేసిన ఇండ్లు నిర్మాణ పనులు తరగతిగా పూర్తి చేసేందుకు అధికారులు కార్యకర్తలు ఎప్పటికప్పుడు పరిశీలించి లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ఇసుక మొరం అందించాలని ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఎవరైనా లబ్ధిదారుల నుండి ఎక్కువ డబ్బులు వసూలు చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వారి కుటుంబాలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినకల రమేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ పిఎసిఎస్ చైర్మన్ రాము గౌడ్ డైరెక్టర్ రజనీకాంత్ అలవాల శ్రీనివాస్ తోట సురేష్ చిత్ర సతీష్ నియోజకవర్గ ప్రధాన యూత్ కార్యదర్శి అనిల్ కుమార్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పలయ్య ప్రతాపరెడ్డి ఉపేందర్ సతీష్ రెడ్డి వెంకన్న కనకాచారి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా సీత్లా పండుగ వేడుకలు

*నర్సింహుల పేట.. జులై 8 ప్రభాతవార్త...*

మండలంలో మంగళవారం అన్ని తండాలలో స్లి తా పండుగలను గిరిజనులు ఘనంగా నిర్వహించారు ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ ఈ పండుగ అని పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి వర్షాలు సమృద్ధిగా పడాలని మొక్కలు చెల్లించుకున్నారు.



## నిర్మాణం కోసం తెచ్చుకున్న ఇసుక దొంగలపాలు

*నెల్లికుదురు,జులై 8,ప్రభాతవార్త*



ఇంటి నిర్మాణం కోసం తెచ్చుకుని నిల్వ చేసుకున్న ఇసుకను దొంగలెత్తుకెళ్ళిన వింత దొంగతనం మండల కేంద్రంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో బైపాస్‌రోడ్డు ప్రభుత్వ అస్పత్రి ఎదురుగా మండల కేంద్రానికి చెందిన మద్దిరెడ్డి క్రిష్ణారెడ్డి ఇంటి నిర్మాణం చేసుకునుటకుగాను అవసరం మేరకు ట్రాక్టర్‌కు రూ.3వేల చొప్పున కొంత ఇసుకను సమకూర్చుకోగా,అందులోనుండి సోమవారం రాత్రి దాదాపు రూ.15వేల విలువైన 5ట్రిప్పుల ఇసుకను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు తెలిపారు,ఈ విషయమై స్థానిక పోలీస్‌స్టేషన్లో పిర్యాదు చేయనున్నామని,ఇసుక దొంగతనానికి పాల్పడిన దొంగలను గుర్తించి పట్టుకుని న్యాయం చేయాలని కోరనున్నట్లు తెలిపారు.

## కలెక్టర్ కు వినతి పత్రం సమర్పణ

*భూపాలపల్లి, జూలై 08, ప్రభాతవార్త*

రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన జేఏసీ ఆధ్వర్యంలో ప్రభుత్వ స్కూల్స్ విద్యార్థులకు ఉచిత బస్సులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ గారికి విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా భూపాలపల్లి జిల్లా జేఏసీ కోఆర్డినేటర్ కొత్తూరి రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 26వేలపైగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో దాదాపు 22 లక్షల మందికి పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరిలో 90!! విద్యార్థులు తాము చదువుకుంటున్న పాఠశాలకు దూరంగా నివాసం ఉంటున్నవారు. కాబట్టి ప్రతి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మరియు ప్రతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక బస్సు చొప్పున ఏర్పాటు చేసి, విద్యార్థులను స్కూల్స్ కు తీసుకెళ్లాలి. దీని ద్వారా వారి సమయం, శక్తి వృధా కాకుండా ఉంటుంది చదువుపై మరింత శ్రద్ధ పెడతారు, ప్రభుత్వం ఆశించిన ఫలితాలు వస్తాయి. ప్రైవేట్ స్కూల్స్ లో ఫీజుల భారం మోయలేనటువంటి పరిస్థితి, అదే విధంగా ఇప్పుడు వర్షాకాలం సీసన్ గనుక ఒకవేళ వర్షం పడితే స్కూల్ కి వెళ్లలేనటువంటి పరిస్థితి మరియు చిన్నపిల్లలకు బుక్స్ మోయడం భారం అవుతుంది వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. కొంతమేరకు సెమీ రెసిడెన్షియల్ స్కూల్ గా ఏర్పాటు చేసుకునే అవకాశం కలుగుతుంది తప్పకుండా ఈ డిమాండ్ ను నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ తరఫున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భీమనాథుని సత్యనారాయణ బిసి సంఘం జిల్లా అధ్యక్షులు, వైనాల శోభన్ బాబు రజక సంఘం, వైనాల శంకర్ రజక సంఘం, సంతోష్ ముదిరాజ్ సంఘం, ముత్యాల రవికుమార్ నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు, ధర్మ స్టూడెంట్ యూనియన్ జిల్లా కన్వీనర్ దూడపాక శ్రీకృష్ణ, జేఏసీ సభ్యులు మంద రమేష్, కండె రవి బొజ్జ పెల్లి మహర్షి, పుల్ల అశోక్, కుర్రి స్వామినాథన్, దూడపాక రాజు, నేరెళ్ల రమేష్, పర్లపల్లి కుమార్ దాసరపు భాస్కర్, మట్టవాడ కుమార్, లాపాక రవి, ఎంజలా శ్రీనివాస్, పందిళ్ళ రమేష్, గుండ్ల రాజకుమార్, సంజీవ్ పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు

*తొర్రూరు జూలై 08 ప్రభాతవార్త*



మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ జయంతి వేడుకలను మండల పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మంగళవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో వైయస్సార్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, సోమ రాజశేఖర్ లు మాట్లాడుతూ వైయస్సార్ 33 ఏళ్లకే పిసిసి అధ్యక్షుడిగా పనిచేశాడని, ఆరు సార్లు ఎమ్మెల్యే, నాలుగు సార్లు ఎంపీ, మూడు సార్లు మంత్రి, రెండు సార్లు ముఖ్యమంత్రిగా పేద ప్రజలకు సేవలు అందించాడని అన్నారు. పేదల సంక్షేమం కోసం కృషిచేసిన వైఎస్ఆర్ ను పేద ప్రజలు మరువలేరన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు, పెదగాని సోమయ్య, మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగ సురేందర్ రెడ్డి, కందాడి అచ్చిరెడ్డి, వెంకటాచారి, గంజి ప్రసాద్ రెడ్డి, నల్లపు రాజు, సోమిరెడ్డి, రామలింగం, కుషాల్, మనోహర్, శ్రీనివాస్, మధు తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి తలకొరివి పెట్టిన కూతురు

*ఇనుగుర్తి ప్రభాతవార్త జూలై 8*



ఆస్తులు అంతస్తుల ముందు బంధాలు రక్తసంబంధాలు వెలవెల బోతున్నాయి. నవ మాసాలు మోసి కని పెంచిన తల్లిదండ్రులను అవసనా దశలో బిడ్డలు చూడడం సంగతి దేవుడెరుగు తల్లిదండ్రులు మరణిస్తే కనీసం వారిని కడ సారి చూడడానికి సైతం రాని పరిస్థితులు దాపురించాయి కన్న తల్లి మృతిచెందగా కూతురు తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది వివరాలలోకి వెళితే మండల కేంద్రానికి చెందిన సోమ వెంకటమ్మ అనారోగ్యంతో మంగళవారం ఉదయం మృతి చెందగా వారికి ఉమా, అనిత ఇద్దరు కుమార్తెలే కాగా తమ పెద్ద కూతురు పేశెట్టి ఉమా అంత్యక్రియలు నిర్వహించి తల్లి రుణం తీర్చుకుంది

## చికిత్స పొందుతూ బాలుడు మృతి

*ఇనుగుర్తి ప్రభాతవార్త జూలై 8*



చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని తార సింగ్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని భావోజి తండాకు చెందిన ధరావత్ చరణ్ సింగ్ 15 మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకులంలో 8వ తరగతి చదువుతున్నాడు. వారం రోజులుగా జ్వరం వస్తుండడంతో తల్లిదండ్రులు చరణ్ సింగ్ ను ఇంటికి తీసుకువచ్చామని సోమవారం రాత్రి చరణ్ సింగ్ కు కడుపునొప్పి రావడంతో ఆర్ఎంపీ డాక్టర్ వద్దకు తీసుకువెళ్లి చికిత్స చేయించగా అయినా కూడా ఎంతకు తగ్గకపోవడంతో సోమవారం రాత్రి మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్ కు మెరుగైన వైద్య నిమిత్తం అంబులెన్స్ లో తరలించామని మంగళవారం తెల్లవారుజామున పరిస్థితి విషమించి చరణ్ సింగ్ మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి మరణానికి ఆర్.ఎం.పి ఏరియా హాస్పిటల్ వైద్యులే కారణమని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

## ప్రజల హృదయంలో చిరస్థాయిగా నిలిచి ఉంటాడు స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి

*కొత్తగూడ ఆగస్టు 08 ప్రభాతవార్*

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పాదయాత్ర చేసి ప్రజలను ఏకం చేసి ఇటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మన దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో సింహభాగం వహించిన వైయస్సార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, సుంకరబోయిన మొగిలి కొత్తగూడ బ్లాక్ అద్యక్షులు లావణ్య వెంకన్న జిల్లా నాయకులు, బానోత్ విజయ రూప్సింగ్ మాజీ ఎంపీపీ !! జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి , పులుసం పుష్పలత శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి. బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ



మండల ప్రధాన కార్యదర్శి, కాడబోయిన జంపయ్య మాజీ వైస్ ఎంపీపీ, వజ్జ వెంకటలక్ష్మి ్ర సురేందర్ మాజీ సర్పంచ్ , బొల్లు రమేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్గు, మ్మడి సమ్మయ్య కొత్తగూడ టౌన్ అధ్యక్షులు, వెలుదండి వేణు మండల నాయకులు. హలవత్ సాలూకి సురేష్ మాజీ ఎంపిటిసి మహమ్మద్ యాకుబ్ పాషా టౌన్ ప్రధాన కార్యదర్శి. బుర్కా పుష్పలత నరేందర్ మాజీ ఎంపిటిసి, నోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్ నాయకులు, వల్లపు రంజిత్ జిల్లా ఓబీసీ నాయకులు రాజం సాంబయ్య. బాలరాజు, కత్తుల వెంకన్న, గొందిరాజు, ముడిగ సంతోష్ , దేశీయ, భీరెల్లి సతీష్ , కే బిక్షపతి ,మహేందర్, వెంకన్న , దేవర




## సీత్లా వేడుకల్లో హుసేన్‌నాయక్

*గూడూరు, జూలై 8, ప్రభాతవార్త*



మండలంలోని లంబాడ బంజార తండాల్లో మంగళవారం సీత్లా వేడుకల సందడి నెలకొంది. పాడిపంటలు సమృద్ధిగా ఇవ్వాలని వేడుకుంటూ సీత్లా భవానీ దేవతలకు మొక్కుకోవడమే ఈ పండుగ ప్రత్యేకత. ఈ క్రమంలో మంగళవారం మండలంలోని ప్రతి తండాలో ఈ పండుగ వాతావరణం కొనసాగింది. ఈ వేడుకల్లో తన స్వగ్రామమైన మచ్చర్లలో జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుసేన్‌నాయక్ కుటుంబ సమేతంగా పాల్గొని పూజలు చేసారు. ఈ సందర్భంగా ఆయన బంజారా సోదరులకు సీత్లా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన బిఆర్ఎస్ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

*కేసముద్రం, జూలై 8, ప్రభాతవార్త*



దేశంలో ఎక్కడ లేని విధంగా పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇందిరమ్మ రాజ్యాన్నిస్తున్నదని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమల్లు అన్నారు. కేసముద్రం మండలంలో మంగళవారం ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన సందర్భంగా నిర్వహించిన సభలో మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేవిధంగా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని, రైతు భరోసా, రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీలేని రుణాలు, ఆరోగ్యశ్రీ పథకం అమలు నిధుల పెంపు, ప్రభుత్వ పాఠశాలల్లో కాస్మోటిక్ చార్జీల పెంపు, నూతన డైట్ మెనూ అమలు, త్రాగు, సాగునీరు సౌకర్యాల వంటి ఎన్నో కార్యక్రమాలను విజయవంతంగా తమ ప్రభుత్వం కొనసాగిస్తున్నదన్నారు. తమ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి దివాలా తీయించిన బిఆర్ఎస్ నేడు కాంగ్రెస్ పాలనపై పనికిమాలిన విమర్శలు చేస్తున్నదన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పేదవాడి సొంతింటి కల సాకారం చేసే దిశగా రాష్ట్రంలో ఇందిరమ్మఇళ్ల నిర్మాణం చేపట్టామన్నారు. మరోమంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లు రైతుభరోసా కింద రైతులకందించి వారి కళ్లల్లో ఆనందం నింపిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో రూ.15వేల కోట్లు రైతు రుణమాఫీ చేస్తే తమ ప్రభుత్వం 17 నెలల్లో రూ.21 వేల కోట్లు మాఫీ చేసిందన్నారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి ఇవ్వని విధంగా రోడ్ల అభివృద్ధి కొరకు రూ.200 కోట్లు నిధులు మంజూరయ్యాయని, వ్యవసాయ ఉత్పత్తులకు అవసరమున్న గిడ్డంగుల నిర్మాణం కొరకు రూ.10 కోట్లు, కేసముద్రంలో ఒక 133 కెవి సబ్‌స్టేషన్, మూడు 33 కెవి సబ్‌స్టేషన్ల నిర్మాణాల కొరకు రూ.100 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి సహకారంతో ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్‌లు నియోజకవర్గ అభివృద్ధి కొరకు కృషి చేయడం అభినందనీయమన్నారు. ఇంకా ఈ సభలో రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొండా సురేఖ, ధనసరి సీతక్క, సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్‌లు ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఖమ్మం పోలీస్ కమీషనర్, అడిషనల్ కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పో, మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ట్రైబల్ అడ్వైజరీ కమిటి సమావేశం ఏర్పాటు చేయాలి

*గూడూరు, జూలై 8, ప్రభాతవార్త*



ట్రైబల్ అడ్వైజరీ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి ఏజెన్సీ ఉద్యోగాల చట్టంపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అసెంబ్లీలో తీర్మానం చేయాలని, పార్లమెంటులో కూడా తీర్మానం చేసే విధంగా కేంద్రంపై ఒత్తిడి తేవాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ డిమాండ్ చేసారు. గూడూరు మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగంలోని 5 వ షెడ్యూలులోని 29 ప్రభుత్వ శాఖలలోని జిఓలను కలుపుతూ ప్రత్యేక చట్టం చేయాలన్నారు. పరిపాలన కొరకు ప్రత్యేకమైన ఆర్టికల్ కలిగి ఉన్న ఆదివాసీ సమాజంలో ప్రత్యేక ఉద్యోగాల నియామకాలపై ప్రభుత్వాలు వివక్ష చూపుతున్నాయన్నారు. ఆదివాసీలకు నష్టం కలిగించే విధంగా వెలువడిన కోర్టు తీర్పులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోవడం ఆదివాసీ సమాజాన్ని అవమానపరచినట్టేనన్నారు. ఏజెన్సీ ఉద్యోగాల నియామకం కొరకు ప్రత్యేక చట్టం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తుడుందెబ్బ ఆధ్వర్యంలో మూడేళ్లుగా పాలకులకు విన్నవిస్తూ వస్తున్నప్పటికీ ఎలాంటి చర్యలు లేవన్నారు. దీనికి నిరసనగా ఈనెల 12న ఆదివాసీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీల ప్రదర్శన చేపట్టి నిరహారదీక్షలు కొనసాగించడం జరుగుతుందని, అన్ని వర్గాల ఆదివాసీ ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పడిగె నాగేశ్వర్‌రావు, బొల్లి సారయ్య, వజ్రయ్య, మల్లేష్, సునిల్, నాగేష్, దేవేందర్, నరేష్, శ్రీను, మంగయ్య పాల్గొన్నారు.

## పోస్ట్‌మెట్రిక్ హాస్టల్ కొరకు వినతి

*గూడూరు, జూలై 8, ప్రభాతవార్త*

గూడూరులో పోస్ట్ మెట్రిక్ హాస్టల్ మంజూరు చేయించాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పరుశురాములు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు మంగళవారం జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేసారు. ఉన్నత పాఠశాల స్థాయి వరకు వసతిగృహాల సౌకర్యం ఉన్నందువల్ల మారుమూల ప్రాంతాల విద్యార్థులు కూడా వసతిగృహాల్లో ఉంటూ గూడూరులో విద్యనభ్యసిస్తున్నారని, అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యార్థుల సౌకర్యం కొరకు కూడా స్థానికంగా ఒక పోస్ట్‌మెట్రిక్ హాస్టల్ ఏర్పాటు చేస్తే కళాశాలలో చేరే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని ప్రిన్సిపాల్ కోరారు. కాగా తమ వినతి పట్ల హుసేన్‌నాయక్ సానుకూలంగా స్పందించారని, హాస్టల్ మంజూరు కొరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని ప్రిన్సిపాల్ తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఆయన వెంట కళాశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

*శాయంపేట, జులై 8, (ప్రభాతవార్త)*



దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 76 వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన వీర అభిమాని మారపల్లి సుధాకర్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో బర్త్డే కేక్ కట్ చేసి ఆయన ప్రజలకు చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ....రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి హయాంలో రైతు రుణమాఫీ, ఉచిత విద్య, పెన్షన్లు, ఆరోగ్య శ్రీ పథకం, పావలా వడ్డీ రుణాలు ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందించిన గొప్ప నాయకుడని కొనియాడారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో పండ్లు, సీట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ వేడుకలలో అల్లె అర్జున్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ క్లర్క్ నాగరాజుకు నివాళ్ళు.

*శాయంపేట, జులై 8, (ప్రభాతవార్త)*

శాయంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సీనియర్ క్లర్క్ గా విధులు నిర్వహిస్తున్న బోమ్మకంటి నాగారాజు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల పిఏసిఎస్ చైర్మన్ కుసుమ శరత్ బాబు, వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతి రెడ్డి మంగళవారం మృతుని స్వగ్రామమైన గట్లాకానిపర్తిలో వారి కుటుంబాన్ని పరామర్శించి నాగరాజు పార్థివదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు వ్యవసాయ సహకార సంఘం తరఫున " పదిహేను వేలు " ఆర్థిక సాయాన్ని అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు యలమంచి జైపాల్ రెడ్డి, గుర్రం అశోక్, బగ్గీ రమేష్, చాద మహేందర్ రెడ్డి, మంద మల్లయ్య, డైనంపల్లి వసంత, కార్యాలయ సిబ్బంది పెరుగు శంకర్, నాగెల్లి లింగ మూర్తి, పోషాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా ఇంటింటి ఫీవర్‌సర్వే చేపట్టాలి

**- వైద్యులు అందుబాటులో ఉండాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జిల్లాలో ప్రణాళికాబద్ధంగా ఇంటింటి ఫీవర్ సర్వే చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. మంగళవారం నుండి ప్రారంభమైన ఫీవర్ సర్వే ను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ముందుగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ వందరోజుల టీబీ ముక్తా భారత్ క్యాంపెయిన్‌లో భాగంగా టీబీ బారినపడిన వారిని, అలాగే వ్యాధిలక్షణాలు ఉన్న వారిని ఎలా గుర్తిస్తున్నారని, యాక్షన్ ప్లాన్ ఎలా చేశారని, సరిపడా మెడిసన్‌లు అందుబాటులో ఉన్నాయా, ల్యాబ్‌లో నిర్ధారణ పరీక్ష కు కావలిసిన పరికరాలు ఉన్నాయా అని మెడికల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆశ వర్కర్‌లతో మాట్లాడి ఫీవర్ సర్వేపైన పలుసూచనలు ఇచ్చారు. టిబి ముక్తా భారత్ అభియాన్‌లో భాగంగా క్యాంపులను నిర్వహించి టిబి బారిన పడిన వారిని అలాగే, వ్యాధిలక్షణాలు ఉన్న వారిని గుర్తించాలన్నారు. ప్రభావిత వ్యాధి గ్రస్తులను గుర్తించి పరీక్షలు చేయించాలన్నారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా వైద్యులు అప్రమత్తంగా ఉండాలని, నిరంతరం రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం 13వ వార్డులో జరుగుతున్న ఫీవర్ సర్వేను కలెక్టర్ పరిశీలించి జ్వరం, దగ్గు, ఒంటి నొప్పులవంటి లక్షణాలు ఉన్నవారిని గుర్తించి అవసరమైన పరీక్షలు, వైద్య సేవలు అందించాలన్నారు. ఇప్పటి వరకు ఎన్ని కేసులని గుర్తించారని అడిగి తెలుసుకున్నారు. ఇంటింటి ఫీవర్‌సర్వేను అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని మెడికల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మలేరియా, డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధులు ప్రబలకుండ ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. హెల్త్, మున్సిపల్, పంచాయతీశాఖ అధికారులతో మున్సిపాలిటీలలో, గ్రామాలలో సమన్వయంగా పనిచేసి దోమలు వ్యాప్తి చెందకుండా డ్రై డే, యాంటీ లార్వాల్ స్ప్రే ప్రక్రియను ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. మంగళవారం జనగామ పట్టణానికి సంబందించి మెడికల్ అధికారులు 953ఇళ్ల ల్లో ఫీవర్ సర్వే చేయగ 11మంది జ్వరం బారిన పడినట్లు గుర్తించారన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అధికారి శ్రీతేజ, సూపరవైజర్ రమేష్, ఇతర మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# యూరియా కోసం భారులు తీరిన రైతులు

దుగ్గొండి, జులై 8, ప్రభాతవార్త



యూరియా కోసం రైతులు తెల్లవారు జాము నుండే బారులు తీరారు. మండలంలోని తిమ్మంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంకు యూరియా రావడంతో వేకువ జామునే బారులు తీరి మరోపక్క చెప్పులను క్యూలో పెట్టారు. ఎన్నడు లేని విధంగా మహిళా రైతులు యూరియా కోసం సొసైటిలో ముందు భారులు తీరి క్యూలో నిలబడ్డారు. దీనికి తోడు రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడులు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నా పాలకులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి 444 యూరియా బస్తాలు వచ్చాయన్నారు. రైతులకు యూరియా బస్తా కావాలంటే ఆధార్ కార్డు నెంబర్‌తో ఇస్తున్నారన్నారు. రైతులకు యూరియాతో ఇబ్బంది కలుగకుండా అందుబాటులో వచ్చే విధంగా పాలకులు కృషి చేయాలన్నారు. రైతులు పాలడుగుల చంద్రమౌళి, బొంత రాజేందర్, రమేష్, కొలిపాక సాంబయ్య, సాంబరెడ్డి, నర్సయ్య, నల్లగొండ శ్రీనివాస్, దొనపాటి జనార్ధన్‌రెడ్డి, బీరం ప్రభాకర్‌రెడ్డి, ఎలకంటి అమిన్‌బాబు, ఎలకంటి కుమారస్వామి, కొలిపాక రమేష్, కందకట్ల మదన్మోహన్, పద్మ, రమ, కొలిపాక నర్మద, రడం సరిత, కొప్పుల సునిత, రమాదేవి, పాలడుగుల స్వప్న, సొడారపు స్వప్న, వనమ్మ, కొలిపాక వరలక్ష్మి, ఆడెపు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే ప్రక్రియ రెవెన్యూ వ్యవస్థకు వెన్నెముక

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో




సర్వే ప్రక్రియ రెవెన్యూ వ్యవస్థకు వెన్నుముకని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గనుల వృత్తి శిక్షణా కేంద్రంలో నిర్వహిస్తున్న లైసెన్స్ సర్వేయర్ల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో కలెక్టర్ మాట్లాడి, శిక్షణా కార్యక్రమం తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..సర్వే విషయంలో సంపూర్ణ అవగాహన అవసరమని, భూ సమస్యల పరిష్కారానికి సర్వే చాలా కీలకమని వివరించారు. సర్వేలో సరిగ్గా మరియు శాస్త్రీయంగా సర్వే చేసి భూమి హద్దులు నిర్ణయించాల్సి ఉంటుందని, అందువల్ల శిక్షణా కార్యక్రమంలో సమగ్రమైన అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. భూ కొలతలు, బౌండరీలు నిర్దేశించడం, భూ వివాదాలు నివారించడంలో సమగ్రమైన సర్వే కీలకమని తెలిపారు. సర్వేలో ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహనతో శిక్షణ పొందుతూ, భవిష్యత్తులో పటిష్టమైన సర్వే నిర్వహణకు మీరు ఆధారంగా నిలవాలన్నారు. అభ్యర్థుల సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి లైసెన్స్ డ్ సర్వేయర్ శిక్షణ ఎంతో ఉపయోగపడతుందని తెలిపారు. మన జిల్లాలో లైసెన్స్ డ్ సర్వేయర్ శిక్షణ కోసం మొత్తం 162 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని, మొదటి విడతలో ఎంపిక చేసిన 87 మంది అభ్యర్థులకు మే 26వ తేదీ నుంచి శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణా కాలం 50 పని రోజులు ఉంటుందని, శిక్షణా కాలంలో ఉదయం తరగతులు, సాయంత్రం క్షేత్రస్థాయిలో భూమి కొలతలు శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈ నెల 28, 29 తేదీలలో ఫీల్డ్ మరియు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్స్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, తహసీల్దార్ శ్రీనివాసులు, డిప్యూటి ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్లు గంగాధర్, గణేశ్ యాదవ్, రాములు, టెక్నికల్ సిబ్బంది పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భయాన్ని వీడి ఆత్మస్థయిర్యాన్ని పెంచుకోవాలి

**-గురుకుల విద్యార్థులతో జిల్లా కలెక్టర్ సత్యశారద**

చెన్నారావుపేట, జులై 8, ప్రభాతవార్త



పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు భయాన్ని వీడి ఆత్మస్థయిర్యాన్ని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల విద్యార్థినిలకు స్ఫూర్తి అనే కార్యక్రమంపై అవగాహన సదస్సు మంగళవారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాలే ప్రధాన మెట్టు అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవడం ఎంతో మంచిదన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఎంతో ప్రతిభా వంతులు అన్నారు. అలాగే ఉపాధ్యాయులు సైతం నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. అనంతరం గురుకుల పాఠశాల ప్రాంతాలు పరిశీలించి మొక్కలు నాటారు. డీఆర్‌డీవో కౌసల్యదేవి, డీఈవో జ్ఞానేశ్వర్, జిల్లా బ్యాంకు అధికారి రాజు, గురుకులం ప్రిన్సిపాల్ జయశ్రీ పాల్గొన్నారు.

# విద్యార్థులకు డ్రగ్స్- ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు

**- ర్యాగింగ్‌చేస్తే చట్టప్రకారం శిక్ష అనుభవించాల్సి వస్తుంది**

**- సీనియర్ సివిల్‌జడ్జి సి.విక్రమ్**

జనగామ టౌన్, జూలై 8 ప్రభాతవార్త :




ర్యాగింగ్ చేయడం వలన చట్టప్రకారం శిక్షలు అనుభవించాల్సి వస్తుందని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ అన్నారు. మంగళవారం జిల్లా న్యాయ సేవధికారి సంస్థ చైర్‌పర్సన్, ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ ఆదేశానుసారం జనగామ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ర్యాగింగ్- డ్రగ్స్ పైన విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ హాజరై మాట్లాడుతూ ర్యాగింగ్ చేయటం వలన చట్ట ప్రకారము శిక్షలు అనుభవించవలసి వస్తుందన్నారు. ర్యాగింగ్‌కు గురవుతున్నవారు కాలేజీ లెక్చరర్స్ గానీ, పోలీసులవారికి కానీ లేదా జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ దృష్టికి తీసుకొనివస్తే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డ్రగ్స్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. దానికి బానిసలు అవుతే ఎలాంటి పరిస్థితులు ఎదుర్కోవలసి వస్తుందో తెలియజేశారు. కోర్టువిధించే శిక్షలు ఒక్కొక్కసారి డ్రగ్స్‌ను బట్టి అమ్మేవారికి జీవిత ఖైదీకూడా పడవచ్చునని తెలిపారు. డ్రగ్స్ ముఖ్యంగా చెట్లనుంచి వస్తాయని గుడ్ డ్రగ్స్ వ్యాధి నివారణకు వాడతారని, బ్యాడ్ డ్రగ్స్ మన శరీరాన్ని పాడుచేసి మెదడు పని చేయకుండా చేస్తాయని తెలిపారు. అవి మానవులకు హాని కలిగిస్తాయని, డ్రగ్స్ అమ్మేవారు ముఖ్యంగా విద్యార్థులను టార్గెట్ చేస్తూ ఉన్నారన్నారు. మొదటిసారి డ్రగ్స్‌ను ఫ్రీగా ఇస్తారని, అది విద్యార్థులు అలవాటు పడిన తర్వాత వారి నుంచి డబ్బులు తీసుకోవటం, దొంగతనాలు చేయించటం మొదలగు క్రిమినల్ యాక్టివిటీస్ చేయిస్తున్నారని తెలిపారు. ఒక్కసారి వీటికి అలవాటు పడితే జీవితంలో మానడం చాలా కష్టమన్నారు. ఒకవేళ పొరపాటున తెలిసో తెలియకో తీసుకుంటే మన జిల్లాలో రిహాబిలిటేషన్ సెంటర్స్ ఉన్నాయని తెలియజేశారు. ఆశ స్కీం 2025 గురించి విద్యార్థులతో మాట్లాడుతూ బాల్యవివాహాలు చేసుకోవటం చట్టరీత్యా నేరం అన్నారు. బాలికల వయస్సు 18సంవత్సరాలు నిండి ఉండాలని, బాలుర వయసు 21సంవత్సరం నిండి ఉండాలని, అప్పుడే వారు వివాహానికి అర్హత ఉంటుందన్నారు. విద్యార్థులను ఉద్దేశిస్తూ ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు మీదృష్టికి తెలిస్తే అది ఉపాధ్యాయులకు కానీ, జిల్లా న్యాయసేవ అధికారి సంస్థకు గాని, పోలీసులకు గాని, చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్‌కు గాని తెలియజేయాలన్నారు. మీపేరు, అడ్రస్సు చెప్పవలసిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమానికి గవర్నమెంట్ జూనియర్ కాలేజీ లెక్చరర్ వి.శేఖర్, అఫ్జల్ , పీఎల్‌వీఎస్ పి.జితేంద్ర, బి. శేఖర్ పాల్గొన్నారు.

# కడియం బాటలోనే బోనాసి..



రఘునాథపల్లి, జులై 8 (ప్రభాతవార్త) : స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి 74వ జన్మదినాన్ని పురస్కరించుకుని కడియం శ్రీహరి బాటలో ఆయనకు ఎంతగానో ఇష్టం అయినా నీరు, విద్యా అనే అంశాలను స్ఫూర్తిగా తీసుకుని మండెలగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు కొన్ని సంవత్సరాల ఎదుర్కొంటున్న నీటి సమస్యకు మంగళవారం యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బోనాసి క్రాంతికుమార్ సహకారంతో సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. పాఠశాల ఆవరణలో మూసిఉన్న బోర్ బావిని, మరమ్మతులు చేయించి భవిష్యత్‌లో నీటి సమస్య రాకుండా 200ఫీట్స్ వరకు ప్రెస్సింగ్, ప్రెషర్ పంప్ చేయించారు. ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు, పాఠశాలకు ఉపయోగపడే పనిని సార్ జన్మదినం పురస్కరించుకుని చేయడం చాలా సంతోషకరంగా ఉందని, కడియం శ్రీహరి నాయకత్వంలో యూత్ కాంగ్రెస్ ఎల్లప్పుడూ విద్యార్థులకోసం, యువత అభ్యున్నతికి కోసం పాటు పాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు ద్యాగాల రాజశేఖర్, మాజీ సర్పంచ్ ఉత్తేపు ఉమ సత్యనారాయణ, గ్రామయూత్ అధ్యక్షులు లక్ష్మణ్, నాయకులు భూషణం, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు తప్పవు

### - అభివృద్ధి పనులు పరిశీలించిన ఏఎస్పీ, అదనపు కలెక్టర్



జనగామ టౌన్, జులై 8 (ప్రభాతవార్త) : జనగామ మున్సిపాలిటీలో సుమారు రెండు కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులను మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఈఈ స్వరూప, మున్సిపల్ ఏఈ మహిపాల్‌తో కలిసి ఏఎస్పి పండరి చేతన్ నితిన్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మంగళవారం సందర్శించి చేపట్టనున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జనగామ మున్సిపాలిటీ సిద్దిపేట రోడ్డులోని నెహ్రూ పార్క్‌వద్ద ఏర్పాటు చేసే ట్రాఫిక్ కంట్రోల్ పనులను పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం నెహ్రూ పార్క్ నుండి హైదరాబాద్ వెళ్లే దారిలో చేపట్టనున్న పనులను రోడ్లు భవనాల శాఖ అధికారితో కలిసి పరిశీలిస్తూ రహదారి విస్తరణలో భాగంగా విద్యుత్ పోల్స్ జరిపేందుకు ప్రతిపాదనలు అందజేయాలని అధికారులను సూచించారు. అనంతరం వరద నీటి కాలువ పనులను పరిశీలిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా మున్సిపల్‌కు సంబంధించిన స్థలాలు ఆక్రమిస్తే వారిపై కఠినచర్యలు తప్పవని ఈసందర్భంగా హెచ్చరించారు. ఈ పర్యటనలో సంబంధిత ఇతరశాఖల అధికారులు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసికోల్లాసంతోపాటు ఆరోగ్యాన్ని ఇస్తాయి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



జనగామ కల్చరల్, జులై 8 (ప్రభాతవార్త) : క్రీడల ద్వారా మానసికోల్లాసంతోపాటు ఆరోగ్యాన్ని ఇస్తాయని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా తెలిపారు. మంగళవారం జనగామ పట్టణంలోని ధర్మకంచలో ఉన్న జడ్పీ పాఠశాలను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థుల క్రీడా వస్తువులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే చదువుపై ఇష్టత పెరుగుతుందని, ప్రతీ విద్యార్థి క్రమ శిక్షణ అలవరుచ్చుకొని సమయానికి భోజనంతోపాటు నిద్రపోవాలని, అదేవిదంగా క్రీడల్లో పాల్గొంటే మరింత ఆరోగ్యవంతులుగా తయారవుతారన్నారు. ఈసందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి విద్యాభ్యాసంపై అభిప్రాయాలను, వారి లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్ లో ఉన్నతంగా రాణించాలంటే ఇప్పటినుండే ప్రణాళిక పెట్టుకొని చదవాలి. విద్యతో పాటు క్రీడలలో పాల్గొనాలని తెలిపారు. విద్యార్థుల నమోదును పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గదర్శకులు అవ్వాలన్నారు. విద్యార్థుల అనుమానాలను నివృత్తి పరుస్తూ, విద్యపై ఆసక్తి పెంపొందించాలన్నారు. కలెక్టర్ వెంట విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తండాల్లో శీతల పండుగ సందడి



పాలకుర్తి, జులై 8 (ప్రభాతవార్త) : పాలకుర్తి మండలంలోని అన్ని తండాల్లో మంగళవారం శీతల పండుగ(దాటుతా)నిర్వహించారు. గిరిజనులు సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించారు. రాళ్ళను తండా దేవతలుగా భావించి అలంకరించి నైవేద్యం సమర్పించారు. పశువులను దాటించారు. ఈసందర్భంగా మహిళలు ప్రత్యేక ఆటపాటలతో తండాల్లో సందడి చేశారు.

## వైఎస్ఆర్ జయంతి వేడుకలు



బచ్చన్నపేట, జులై 8 (ప్రభాతవార్త) : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా తమ్మడపల్లి గ్రామంలో కేక్‌కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు పెన్నులు పెన్సిల్స్ అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, కొడవటూరు డైరెక్టర్ కాశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు దొమ్మాట చందు, మేకల రమేష్, పిడుగు యాదగిరి, కుడుదల ఎల్లయ్య, బాదం కిష్టయ్య, అబ్బసా ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లనిర్మాణాలు వేగవంతం కావాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



జనగామ టౌన్, జులై 8 (ప్రభాతవార్త) : నిరుపేదలకు ప్రభుత్వం మంజూరుచేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం కావాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. మంగళవారం జనగామ మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీలోని 21వ వార్డు కుర్మవాడలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉందని, కడు నిరుపేద కుటుంబం అయిన మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండని వర్తసాయి అనే దివ్యాంగుడి తల్లిదండ్రులు గ్రీవెన్స్‌లో వినతి సమర్పించిన విషయం విదితమే. దీనికిగాను ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందన్నారు. మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలనలో భాగంగా వారి ఇంటి నిర్మాణాన్ని కలెక్టర్ సందర్శించి పరిశీలించి తొందరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. దశలవారీగా ప్రభుత్వం నగదును జమ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం

దుగ్గొండి, జులై 8, (ప్రభాతవార్త) : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించే విధంగా నిరంతరం పాటుపడుతామని పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షుడు పోలోజు బిక్షపతి అన్నారు. ప్రభుత్వ హైస్కూల్‌లో మంగలవారం పిఆర్‌టియు సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికి ముందుండేది పిఆర్‌టియు అని అన్నారు. ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి కృషితో స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు స్కూల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా ఎస్‌జిటీలకు స్కూల్ అసిస్టెంట్‌లుగా ప్రమోషన్ బదిలీలు చేపట్టడం జరుగుతుందన్నారు. అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం చికిత్సలు అందేవిధంగా ఉపాధ్యాయుల, ఉద్యోగులకు నూతన హెల్త్ స్కీమ్ రాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో వాంకుడోతు వీరన్న, ఎస్‌కె.అహ్మద్‌పాషా, కిరణ్, ఎలుగొండ రామస్వామి, శ్రీనివాస్ ఐలయ్య, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## అష్టదళ పాద పద్మారాధన పూజ




చిల్పూర్, జులై 8 (ప్రభాతవార్త) : చిల్పూర్ మండలకేంద్రంలోని అత్యంత ప్రసిద్ధిగాంచిన శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో ఆలయంలో మంగళవారం పురస్కరించుకుని శ్రీస్వామివారికి అష్టదళ పాదపద్మారాధన పూజ, బంగారు పద్మాలతో అంగరంగ వైభవంగా అర్చకులు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి బి.లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు-కిరణ్మయి దంపతులు ప్రత్యేక పూజ నిర్వహించారు. అదేవిధంగా వివిధ గ్రామాల నుంచి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, జూనియర్ అసిస్టెంట్ కె.మోహన్, అర్చకులు బి. రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

దుగ్గొండి, జులై 8, (ప్రభాతవార్త) : విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని పాఠశాల ప్రిన్సిపాల్ ఓదెల మల్లయ్య అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిబాపులే గురుకుల పాఠశాలలో మంగళవారం జిల్లా కలెక్టర్ సత్యశారద ఆదేశాల మేరకు స్ఫూర్తి అనే అంశంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వినాలన్నారు. కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. అనుకున్న గమ్యం నెరవేరాలంటే నిరంతరం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ చల్లా సతీష్, పంచాయతీ కార్యదర్శి వేణుప్రసాద్, ఉపాధ్యాయులు సమత తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కడియంకు గుట్టచైర్మన్ జన్మదిన శుభాకాంక్షలు



చిల్పూర్, జులై 8 (ప్రభాతవార్త) : చిల్పూర్ మండలకేంద్రంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన శ్రీ బుగులు వెంకటేశ్వర దేవస్థాన చైర్మన్ పొట్లపెల్లి శ్రీధర్‌రావు ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా శ్రీధర్ రావు మాట్లాడుతూ కడియం శ్రీహరి, ఎళ్ల వేలాల శ్రీ బుగులు వెంకన్నస్వామి ఆశీస్సులు ఎల్లపుడు ఉండలని ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలి అని పేర్కొన్నారు.